సాక్షి 24|7

చిత్తూరు

బుధవారం 23-8-2017



మట్టి మేలు తలపెట్టవోయ్

మృణ్మయ మూషిక వాహనుడికి పూజలు చేయడమంటే పర్యావరణ ప్రియునిగా మారడమే. మట్టి గణనాథుడి ప్రతిమకు వందనాలు అర్పించడమంటే ప్రకృతిని ఆరాధించడమే. ఏకదంతుడి కోరికలు తీర్చాలంటే సహజమైన మట్టితో తీర్చిదిద్దిన బొమ్మనే కొలువుదీర్చాలి. ఇలా చేసే పర్యావరణ ప్రేమికులను ప్రోత్సహించాలని సాక్షి సంకల్పించింది. మట్టి ప్రతిమను ప్రతిష్టించి సెల్ఫీ తీసుకుని పంపినవారికి లక్కీడిప్ ద్వారా బహుమతులను అందజేయనుంది. వినాయక చవితి నుంచి ఉత్సవాలు ముగిసే వరకూ ఈ అవకాశం.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలకు ఇది వర్తించదు.

- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో ▶

స్తంభించిన బ్యాంకు సేవలు



- సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు
- 27 బ్యాంకులలో ఆగిన లావాదేవీలు

11లో



చెరవీడని చక్కెర



ఎస్వీ షుగర్స్ ముఖద్వారం

- ▶▶ మూతబడిన చక్కెర కర్మాగారాలు
- ▶▶ తెరిపించే ప్రయత్నాలు శూన్యం
- ▶▶ పెరిగిపోతున్న వేతన బకాయిలు
- ▶▶ రైతు బకాయిల చెల్లింపేదీ..
- ▶▶ చొరవ చూపని టీడీపీ సర్కారు
- ▶▶ దయనీయస్థితిలో చిత్తూరు, గాజులమండ్యం షుగర్ ఫ్యాక్టరీలు

జిల్లాలోని రెండు ప్రధాన చక్కెర కర్మాగారాలకు చేదు ఘడియలు తొలగడం లేదు. లాభాల బాటలో నడిచిన రెండు కర్మాగారాలు ఇప్పుడు చతికిలపడిపోయాయి. ఉద్యోగులకు వేతనాలు సైతం చెల్లించలేని దయనీయ స్థితిలో మూతపడ్డాయి. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక చిత్తూరు షుగర్ కర్మాగారాన్ని మూతేయగా.. రెండేళ్ల క్రితం గాజుల మండ్యం ఫ్యాక్టరీని అదే బాట పట్టించింది. స్వార్థ ప్రయోజనాలకోసమే ఈరెండింటినీ మూతేయించారన్న అపప్రథను అధికార పార్టీ మూటగట్టుకుంది. వీటిని తెరిపించాలని కొన్నాళ్లుగా చేస్తున్న నిరసనలను పెడచెవిన పెట్టింది. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో చిత్తూరు కర్మాగారానికి నిధులు కేటాయించి ఆదుకున్నారు. సీఎం చంద్రబాబు కనీసం సొంత జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీలు మూతస్థితికి చేరుకున్నా తెరిపించే ప్రయత్నం కూడా ఏకోశానా చేయడం లేదు.

- సెంటర్‌స్ప్రెడ్‌లో ▶

గాజులమండ్యం షుగర్ కర్మాగారం

క్రషింగ్ సామర్థ్యం	1.20 లక్షల టన్నులు
ఉద్యోగులు	270
సభ్యులుగా ఉన్న రైతులు	11,000
వేతన బకాయిలు	రూ.4.5 కోట్లు
రైతులకు బకాయి	రూ.13 కోట్లు

చిత్తూరు షుగర్ కర్మాగారం

క్రషింగ్ సామర్థ్యం	2.5 లక్షల టన్నులు
ఉద్యోగులు	590
సభ్యులుగా ఉన్న రైతులు	13,000
వేతన బకాయిలు	రూ.3 కోట్లు







అదనపు కట్నం కోసం వేధింపులు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

ఏర్పేడు: అదనపు కట్నం కోసం భర్త బత్తెయ్య మద్యం సేవించి తనను వేధింపులకు గురి చేస్తున్నాడని ముసలిపేడు బీసీకాలనీకి చెందిన గుమ్మడి లలితాంబిక మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. కేవీపల్లి మండలం గర్నిమిట్ట గ్రామానికి లలితాంబికను మండలంలోని ముసలిపేడు బీసీ కాలనీకి చెందిన బత్తెయ్యకిచ్చి 2010లో వివాహం చేశారు. పెళ్లి సమయంలో 180 గ్రాములు బంగారు, రూ.1.15 లక్షలు కట్నం ఇచ్చారు. మరో రెండు లక్షలు వెచ్చించి వివాహం చేశారు. ఏడాది పాటు వీరి కాపురం సాఫీగా జరిగింది. అనంతరం భర్త మద్యం సేవించి అదనపు కట్నం కోసం భార్యను వేధిం పులకు గురి చేశాడు. దీనికి తోడు అత్త, మామ, ఆడపడచు బత్తెమ్మను వేధిస్తున్నారు. దీంతో బాధితురాలు 2013లో పుట్టింటికి వెళ్లింది. 2016వ సంవత్సరంలో గ్రామంలో పెద్ద మనుషులు వెళ్లి లలితాంబిక తల్లిదండ్రులతో మాట్లాడి భర్త వద్దకు తీసుకుని వచ్చారు. అనంతరం బాధితురాలి తల్లిదండ్రులు రూ.లక్ష అదనపుకట్నం అందజేశారు. ఈ క్రమంలో సోమవారం బత్తెయ్య మద్యం సేవించి మళ్లీ అదనపు కట్నం తీసుకుని రాకుంటే చంపేస్తానని కత్తితో లలితాంబికపై దాడి చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో ఏం చేయాలో పాలుపోక బాధితురాలు ఏఎస్‌ఐ విజయలక్ష్మికి ఫిర్యాదు చేసింది.

రూ.3.64 లక్షల విలువైన గంజాయి పట్టివేత

- ఇద్దరు నిందితుల అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న రైల్వే పోలీసులు

రేణిగుంట: రేణిగుంట రైల్వేస్టేషన్‌లో మంగళవారం సాయంత్రం రూ.3.64లక్షలు విలువ చేసే గంజా యిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు రైల్వే ఐపీఎఫ్ మధుసూదన్ తెలిపారు. ఐపీఎఫ్ మధుసూదన్ కథనం మేరకు... ఒడిశా రాష్ట్రం పెరంపూర్‌కు చెంది న శంకర్ ఆచ్చారి(30), సంతోష్‌నాయక్(28) మంగళవారం సాయంత్రం మొదటి ప్లాట్ ఫాంపై నాలుగు ట్రావెలింగ్ బ్యాగులతో వేచి ఉన్నారు. ముందస్తు సమాచారం మేరకు వారి వద్దనున్న బ్యాగులను తనిఖీ చేయగా 52కిలోల బరువున్న 26గంజాయి బండిళ్లు (ఒక్కొక్క బండిలులో 2కిలోలు గంజాయి) లభ్యమయ్యాయి. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా గతంలో ఒడిశా నుంచి ఈ గంజాయిని గుజరాత్ రాష్ట్రం వడోదరకు తీసుకెళుతున్నట్లు, గతంలో పలుమార్లు అక్రమంగా గంజాయిని తరలించినట్లు పేర్కొన్నారు. వీరు సరుకును తీసుకెళ్లినందుకు రూ.5 వేలు చొప్పున చెల్లిస్తారని, అసలు సూత్రధారులు వీరితోపాటు వచ్చి పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారిని త్వరలోనే పట్టుకుని గంజాయి అక్రమ రవాణా ముఠా గుట్టు బయటకు లాగుతామని అన్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం–1985 ప్రకారం వీరిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వివరించారు. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, ఎస్‌ఐ అనిల్‌కుమార్, ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ, జీఆర్పీ కానిస్టేబుళ్లు శివారెడ్డి, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుకు ఉలవ గండం!

- బయోమెట్రిక్‌లో పంపిణీతో నిక్కచ్చిగా లెక్కలు
- ఉలవల పంపిణీకి సిద్ధమైన అధికారులు
- సబ్సిడీ వేరుశనగ తీసుకున్న వారికి ఇరకాటం



పంపిణీకి సిద్ధంగా ఉన్న ఉలవలు



ఈ దఫా సాగుచేసిన వేరుశనగ

పలమనేరు:

ఉలవ విత్తనాలకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెలిక పెట్టింది. ఇవి తీసుకున్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందదని చెబుతోంది. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ ఖరీఫ్‌లో రైతులకు వ్యవసాయశాఖ వందశాతం రాయితీతో అంతర పంటగా ఉలవ విత్తనాలు సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విత్తనాలను బయోమెట్రిక్ విధానం ద్వారా పంపిణీ చేస్తున్నారు. గతంలో వేరుశనగ విత్తనాలను పొందిన రైతులు ఇప్పుడు రెండో పంటగా ఉలవ విత్తనాలు తీసుకుంటే ఇన్‌పుట్ సబ్సిడీ రాదు. ఒకవేళ తీసుకున్నా ఒకే పంటకాలంలో రెండు పంటలను ఎలా సాగుచేస్తారని వ్యవసాయశాఖ మెలిక పెట్టనుంది. ఇప్పటికే రెవెన్యూ శాఖ పంటసాగు వివరాలను క్రాప్‌బుకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసింది. ఇప్పుడు ఉలవ సాగు నమోదైతే ఇన్‌పుట్ సబ్సిడీ దక్కదు. జిల్లాలో ఈదఫా రైతులు 1,04,222 హెక్టార్లలో వేరుశనగ సాగుచేశారు. మిగిలిన 25,521 హెక్టార్లు బీడుగా ఉంది. జిల్లాలో పంటలు సాగయ్యే సాధారణ సాగు విస్తీర్ణం 2.11 లక్షల హెక్టార్లు కాగా ఇందులో 1.50లక్షల హెక్టార్లు సాగైంది. ఇతర ఆరుతడిపంటలు 1.04 లక్షల హెక్టార్లుగా ఉంది. ఆరుతడి పంటవేసే బీడు భూములు 50వేల హెక్టార్లున్నాయి. ప్రస్తుత సీజన్‌లో వ్యవసాయశాఖ వందశాతం సబ్సిడీతో 6.5వేల క్వింటాళ్ల ఉలవలను పంపిణీ చేయాలని సంకల్పించింది. బీడు భూములున్నవారికి ఉలవలు అందించాల్సి వస్తోంది. పాసు పుస్తకంలో ఎక్కువ విస్తీర్ణమున్న రైతులు వేరుశనగతో పాటు బీడు విస్తీర్ణం ఉంటే ఉలవలను తీసుకున్నా ఇబ్బంది లేదు. రైతు తన రెండెకరాల పొలంలో వేరుశనగను సాగుచేసి ప్రస్తుతం అదే పాసుపుస్తకం ద్వారా ఉలవలను పొందాలంటే బయోమెట్రిక్‌లో తెలిసిపోతుంది. గతంలో వేరుశనగ, ప్రస్తుతం వందశాతం ఉలవలను సైతం బయోమెట్రిక్‌తోనే అందజేయనున్నారు. ఇది ఇబ్బందికరంగా పరిణమించనుంది.

వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం	1,29,743 హెక్టార్లు
ఈదఫా సాగు విస్తీర్ణం	1,04,222 హెకార్లు
బీడుగా మిగిలినవి	25,521 హెక్టార్లు
ఆరుతడి పంటల సాగు	1.04 లక్షల హెక్టార్లు
బీడు భూములు	50వేల హెక్టార్లు
పంపిణీకి సిద్ధం చేసిన ఉలవలు	6.5వేల క్వింటాళ్లు

బయోమెట్రిక్‌లో పప్పులుడకవు.....

ఈదఫా తొలిసారిగా సబ్సిడీ వేరుశనగ విత్తనాలను బయోమెట్రిక్ విధానంలో అందజేశారు. అంటే రికార్డులో రైతులు వేరుశనగను సాగుచేసినట్టే లెక్క. ఆ మేరకు రెవెన్యూ పంటసాగు రిజిస్టరులోనూ ఆన్‌లైన్‌లోని క్రాప్ బుకింగ్‌లోనూ ఈ పంట నమోదైంది. తాజాగా ఉలవ విత్తనాలను కూడా బయోమెట్రిక్ ద్వారానే అందజేయనున్నారు. గతంలో వేరుశనగ పొందిన రైతు మళ్లీ అదే సర్వే నెంబరులో ఉలవలను పొందడానికి కుదరదు. గతంలో వేరుశనగ విత్తనాలను సొంతంగా విత్తుకొన్నవారు ఉలవను పొందవచ్చు. అయితే వీరిపొలంలో వేరుశనగ ఉంది కాబట్టి సాగు రిజిస్టరులో అదే పంట ఉంటుంది. ఉలవను తీసుకుంటే సాగులో అదే నమోదవుతుంది. ప్రభుత్వం జిల్లాలోని పలు మండలాలను కరువుగా ప్రకటించింది. వచ్చే ఏడాది ఈ మండలాల్లోని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం వేరుశనగను సాగుచేసి ఉలవలు ఉచితంగా వస్తాయని పొందిన రైతులకు వచ్చే ఏడాది ఇన్‌పుట్ సబ్సిడీ దక్కే అవకాశం లేనట్టే. ఎందుకుంటే క్రాప్‌బుకింగ్‌లో వేరుశనగకు బదులు ఉలవ సాగు ఉండడమే కారణం.

వీఆర్వోలు ధ్రువీకరిస్తేనే...

ప్రస్తుతం ఎంత పొలం బీడుందో వీఆర్వోలు ధ్రువీకరిస్తే అందుకు అవసరమైన ఉలవలను పంపిణీ చేసేలా వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోంది. ఈ ప్రక్రియతో బీడు భూములున్న రైతులకు మాత్రమే ఉలవలు అందనున్నాయి. ఈ దఫా వాస్తవంగా వేరుశనగ వేసిన వారికే ఇన్‌పుట్ సబ్సిడీ దక్కనుంది.

బీడుభూములున్నవారికి మాత్రమే ఉలవలు....



గతంలో మాదిరిగా రాయితీ విత్తనాలను అడిగినంత పంపిణీ చేయడానికి కుదరదు. బయోమెట్రిక్‌లో అన్ని వివరాలు నమోదైనందున సాంకేతికపరమైన ఇబ్బందులు తలెత్తకుండా వాస్తవంగా బీడు భూములన్న రైతులకు మాత్రం ఉలవ విత్తనాలను పంపిణీ చేస్తాం. ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం.

బషీర్ అహ్మద్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు

ముగిసిన ఆదిభట్ల జయంతి ఉత్సవాలు



ముగింపు సభలో అతిథి డాక్టర్ కృష్ణప్రశాంతిని సన్మానిస్తున్న సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, రవికృష్ణ



హరికథా గానం చేస్తున్న కే.జేజీనారాయణ, విశాఖపట్నం

తిరుపతి కల్చరల్: ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగిన హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాస 153వ జయంతి ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. చివరిరోజు నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణప్రశాంతి హాజరై ప్రసంగించారు. పండిత పామరులను అలరించే చక్కటి కళారూపం హరికథ అని కొనియాడారు. భారతదేశంలోనే ప్రాచీనమైన కళ హరికథ అని తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా ప్రవీణులైన ఆదిభట్ల నారాయణదాస మాతృభాష అయిన తెలుగులోనే హరికథకు జీవం పోశారన్నారు. అనంతరం అతిథులను శాలువ, శ్రీవారి ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. తర్వాత విశాఖపట్నంకు చెందిన కేజేజీ.నారాయణ ప్రదర్శించిన హరికథా గానం సభికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ వైవీఎస్.పద్మావతి, హరికథా విభాగాధిపతి సింహాచల శాస్త్రి, హరికథ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టు'బడి'న వైన్స్

- బడి సుధా బినామీ అరెస్ట్
- కల్తీ మద్యం అమ్మకాలు?

తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పుదిపట్లలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి అనుచరుడు పుదిపట్ల ఎంపీటీసీ బడి సుధాయాదవ్‌కు చెందిన బడి వైన్స్ షాపును ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్ముతున్నారని, బెల్ట్ షాపులను ప్రోత్సాహిస్తున్నారని గుర్తించిన అధికారులు రెండు రోజుల క్రితం షాపును సీజ్ చేసి, మద్యం అమ్మకాలను నిలిపివేశారు. షాపు అతని పేరు మీద లేకపోవడంతో బినామీని అరెస్ట్ చేశారు.

కల్తీ మద్యం అమ్మకాలు...!

షాపులో కల్తీ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల 20 మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్న ఎక్సైజ్ శాఖ స్క్వాడ్ బందం అందులో కేవలం రెండు బాటిళ్లకు మాత్రమే లేబుల్స్ ఉండటం, మరో 18 బాటిళ్లకు ఎలాంటి లేబుల్స్ లేకపోవడంతో కేసులు నమోదు చేశారు. అనుమానంతో లేబుల్స్ లేని బాటిళ్లలోని మద్యంను విజయవాడలోని ల్యాబ్‌కు పంపించినట్లు ఓ అధికారి తెలిపారు. చెర్లోపల్లి రిక్షా కాలనీకి చెందిన వ్యక్తి ఇలాంటి మద్యం సేవించే మతి చెందినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ ఈ షాపుపై రెండు కేసులు కూడా నమోదు అయ్యాయి. ముఖ్యమంత్రి బెల్ట్‌షాపులను ఎత్తివేస్తాం....అలాంటివి ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటామని చేస్తున్న ప్రకటనలు పేపర్లకే పరిమితం అయ్యాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీ నాయకులు చేస్తున్న అక్రమ మద్యం అమ్మకాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై కూడా స్పందించని ప్రభుత్వం తీరుపై పలువురు మండిపడుతున్నారు.

పారిశ్రామికవాడలో వ్యక్తి దారుణ హత్య

- ఉలికిపడ్డ రేణిగుంటవాసులు
- సైకో వదంతులతో భయాందోళన


బాబు మృతదేహం వద్ద విలపిస్తున్న కుమార్తె సువర్ణ, కుమారుడు కౌశిక్


బాబు (ఫైల్ ఫొటో)

రేణిగుంట: రేణిగుంట–తిరుపతి మార్గంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద సోమవారం అర్ధరాత్రి ఓ వ్యక్తిని అతి కిరాతకంగా హతమార్చిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రేణిగుంట సీఐ నాగరాజు యాదవ్ కథనం మేరకు.. రేణిగుంట వినాయకపురానికి చెందిన బాబు(42) రేణిగుంట–తిరుపతి మార్గంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద టీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. టీ కొట్టు ప్రాంగణంలోనే రేకుల షెడ్‌లో కూల్ డ్రింక్స్, చిల్లర దుకాణాన్ని నడుపుతూ ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో టీ కొట్టు పక్కనే మంచంపై నిద్రిస్తున్న బాబును అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు ఇనుపరాడ్‌తో కొట్టి అతి కిరాతకంగా హతమార్చారు. తలపై, ఒంటిపై పొడిచి పొడిచి చంపిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. మృతుడికి భార్య దుర్గతో పాటు సువర్ణ(11) కౌశిక్(07) అనే ఇద్దరు పిల్లలున్నారు. భార్య దుర్గ ఆస్తి తగాదాల నేపథ్యంలో మూడేళ్ల క్రితం భర్తతో విడిపోయింది. ఈ క్రమంలో తన ఇద్దరు పిల్లలను బాబు తిరుపతిలోని ఓ ప్రైవేటు రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివిస్తున్నాడు. పిల్లలిద్దరూ తిరుపతిలోనే ఉంటున్నారు.

మిస్టరీగా మారిన హత్య:
టీ కొట్టు యజమాని బాబు హత్యోదంతం మిస్టరీగా మారింది. అతనికి ఎవరితోనూ గొడవలు లేవని స్థానికులు చెబుతున్నారు. అయితే అతనిని అతి కిరాతకంగా అంతమొందించాల్సిన అవసరం ఎవరికుంటుందనే చర్చ జరుగుతోంది. గత రెండు రోజులుగా 30 ఏళ్ల సైకో ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అతనేమైనా హత్య చేశాడా..? లేదా ఆర్థిక లావాదేవీలు ఏవైనా కారణమా..? అనే అనుమానాలు కలుగుతున్నాయి. తండ్రి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పిల్లలిద్దరూ ఇంటికి చేరుకుని ఇక మాకు దిక్కెవరంటూ బోరున విలపించడం అక్కడున్న వారిని కలతకు గురిచేసింది.

పోలీసుల విచారణ:
రేణిగుంట అర్బన్ సీఐ నాగరాజుయాదవ్, తిరుపతి క్రైం సీఐ శరత్‌చంద్ర, వడమాలపేట ఎస్ఐ నాగేంద్రబాబు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్ఐ నాగేంద్రబాబు తెలిపారు.

హత్యలకు అడ్డాగా రేణిగుంట
ఆర్థిక లావాదేవీల కారణంగా ఎనిమిది నెలల కిందట రేణిగుంట నడిబొడ్డున పట్టపగలు బియ్యం రమణ అనే వ్యాపారి తన మేనల్లుడు చేతిలో దారుణంగా హత్యకు గురైన విషయం అప్పట్లో సంచలనం రేపింది. అలాగే ఆర్.మల్లవరం సమీపంలో పొలంబావి వద్ద కాపలా ఉన్న వృద్ధ దంపతులను అల్లుడు వెంకటేశ్వర్లు హతమార్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు బాబు హత్య స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దీంతో స్థానికులు భయంతో వణికిపోతున్న పరిస్థితి రేణిగుంటలో కనిపిస్తోంది.

కరెంట్‌షాక్‌తో విద్యార్థి మృతి

- బర్రెను కాపాడబోయి మృత్యుఒడిలోకి..


జాన్ మృతదేహం

నారాయణవనం: విద్యుదాఘాతానికి గురైన బర్రెను కాపాడబోయి జాన్(16) అనే విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని తిరువట్యం దళితవాడలో మంగళవారం జరిగింది. ఈ ప్రమాదంలో జాన్‌తో పాటు బర్రె కూడా మృతి చెందింది. మృతుడు జాన్ స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా.. తిరువట్యం దళితవాడలో నివాసముంటున్న వీరాస్వామి భార్య లక్ష్మికి జ్వరం రావడంతో బర్రెను మేపడానికి కుమారుడు జాన్‌ను పంపించింది. ఈ క్రమంలో పొలంలో ఉన్న విద్యుత్ స్తంభానికి ఏర్పాటు చేసిన స్టే వైరుకు బర్రె కొమ్ము తగులుకుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి స్టే వైరులో విద్యుత్ సరఫరా ఉండటంతో బర్రె పెనుగులాడింది. బర్రెను తప్పించడానికి జాన్ ప్రయత్నించడంతో విద్యుత్ షాక్‌కు గురై మరణించాడు. పింగాణి క్లాంప్ లేకుండా స్టే వైరును ఏర్పాటు చేయడంతో వర్షానికి షార్ట్ సర్క్యూట్ అయినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న ట్రాన్స్‌కో ఏడీ వెంకటరమణ, ఏఈ వెంకటముని స్టేవైరును పరిశీలించారు. మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ బాబు దర్యాప్తు చేపట్టి, కేసును నమోదు చేశారు. కాగా ట్రాన్స్‌కో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని దళిత సంఘాలు వైఎస్సార్ సర్కిల్ వద్ద హైవేపై ధర్నాకు దిగారు. ప్రమాదానికి కారకులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నాగభూషణం హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

ఆంధ్ర, తమిళనాడు సరిహద్దుల్లో..

- దొంగల సంచారంపై పెద్దఎత్తున వదంతులు
- భయాందోళన చెందుతున్న గ్రామీణులు

కుప్పంరూరల్: గత నాలుగు రోజులుగా ఆంధ్ర, తమిళనాడు సరిహద్దుల్లో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమిళనాడు పోలీసులు నక్సలైట్ల కోసం కూంబింగ్ చేస్తుండగా.. ఆంధ్ర పోలీసులు దొంగల కోసం వేట కొనసాగిస్తున్నారు. ఐదు రోజుల క్రితం ఆయుధాలు కలిగిన ముగ్గురు వ్యక్తులు అడవిలో అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు వనసంరక్షణ సమితి సభ్యుడు కుమార్ తమిళనాడు రాష్ట్రంలోని వాణియంబాడి డీఎస్పీ సుందర్‌కు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన డీఎస్పీ సుందర్ 100 మంది సిబ్బందితో సరిహద్దు ప్రాంతాలైన పెద్దవంక, తగరకుప్పం, నాయనచెరువులో కూంబింగ్ చేపడుతున్నారు. ఇప్పటి వరకు ఎవరూ దొరకక పోయినా తమిళ పోలీసులు మాత్రం మంగళవారం కూడా పహారా కొనసాగించారు. ఆంధ్ర పోలీసులు సైతం స్పెషల్ పార్టీ సిబ్బందితో ఆంధ్ర సరిహద్దులైన గుండ్లమడుగు, శివానందపురం, ఎర్రమన్నుగుంతలు ప్రాంతంలో సోదాలు చేపడుతున్నారు. కాగా, ఇక్కడ పిల్లలను ఎత్తుకెళ్లే దొంగలు వచ్చారని సరిహద్దు గ్రామాల్లో ఒక్కసారిగా వదంతులు వ్యాపించాయి. దీంతో ఆంధ్ర పోలీసులు సరిహద్దు స్పెషల్ పార్టీ సిబ్బందిని గ్రామాల్లోనే ఉంచి సోదాలతో పాటు స్థానికులకు ధైర్యం చెబుతున్నారు. అడవిలో ఆంధ్ర పోలీసులకు ముగ్గురు అనుమానితులు దొరకగా, వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. తీరా వారికి నక్సలైట్లు, దొంగలతో సంబంధంలేదని నిర్ధారణ చేసుకున్న తరువాత వదిలిపెట్టినట్లు సమాచారం. ఇలా రెండు రాష్ట్రాల పోలీసులు పెద్దఎత్తున సోదాలు నిర్వహిస్తుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు.

రైలు నుంచి పడి వ్యక్తి మృతి

చిత్తూరు అర్బన్: చిత్తూరు సమీపంలోని చెక్కర ఫ్యాక్టరీ వెనుకవైపు వెళ్తున్న రైలు నుంచి పడి పి.రాజ (35) అనే వ్యక్తి మృతి చెందాడు. దీనిపై చిత్తూరు ప్రభుత్వ రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి వద్ద ఉన్న వివరాలతో ఆధారాలను సేకరించగా ఇతను శ్రీకాళహస్తికి చెందిన రజాగా గుర్తించారు. వారు తెలిపిన వివరాల మేరకు.. కుటుంబ సభ్యులతో కలిసి వేలూరులోని బంగారు ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం రైల్లో తిరుపతికి బయలుదేరగా.. చిత్తూరు సమీపంలో కాలుజారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే తిరుపతిలో రైలు దిగిన కుటుంబ సభ్యులు రాజాను వెతకగా కనిపించలేదు. అప్పటికే మృతుడి వద్ద వివరాల ఆధారంగా పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. దీంతో అసలు విషయాన్ని తెలుసుకున్నారు. మేస్త్రీ పనిచేసే రాజాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కాలువలో పడి వ్యక్తి దుర్మరణం

తిరుపతి తుడా : కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆలస్యంగా బయటకొచ్చిన ఈ సంఘటన వివరాలివీ. ఆదివారం తిరుపతిలో ఓ మోస్తరు వర్షం పడింది. లోతట్టుప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఇదే సమయంలో గాంధీపురానికి చెందిన మాతయ్య(55) మందుల కోసం ఇంటి నుంచి బయటకొచ్చాడు. వర్షం తగ్గకపోవడంతో డీఆర్ మహల్ రోడ్డు, టీటీడీ సత్రాలకు వెళ్లే ప్రాంతంలోని ఆటో స్టాండ్‌కు పక్కన నిలబడ్డాడు. కాస్సేపయ్యాక కాలువ దాటేందుకు ప్రయత్నించాడు. కాలువపై కవరింగ్ స్లాబ్ లేదు. దీంతో అందులో పడిపోయాడు. ఎవరూ గమనించలేదు. కాలువ నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు మంగళవారం పోలీసులకు, నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేశారు. సిబ్బంది అక్కడకు చేరుకుని మాతయ్య మృతదేహాన్ని వెలికితీశారు. అధికారులు వర్షపునీరు పోయేందుకు సక్రమ చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎస్కే బాబు కోరారు. చిన్నపాటి వర్షం పడినా వర్షపునీరు నగరంపై దాడి చేస్తోందన్నారు. మృతునికి అనారోగ్యం ఉందని అధికారులు చెబుతున్నారు.

చెరువులో పడి గుర్తు తెలియని మహిళ మృతి
తిరుపతి సిటీ: వినాయక సాగర్ చెరువులో 60 సంవత్సరాల గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. పసుపు చీరతోపాటు ముక్కుకు రెండు బంగారు పుడకలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు అలిపిరి పోలీసులు కేసు నమోదు కేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

– విద్యార్థులకు తృటిలో తప్పిన పెనుప్రమాదం

చౌడేపల్లె: బోయకొండ చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలకు తరలిస్తున్న ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లింది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పుంగనూరుకు చెందిన ప్రముఖ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు మంగళవారం ఉదయం కెంగనపల్లె సమీపంలో రోడ్డుపక్కనున్న కాలువలోకి వెళ్లి ఆగిపోయింది. ఈ ఘటనలో బస్సు ఒకవైపునకు ఒరిగిపోవడంతో 30 విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. పెద్దఎత్తున కేకలు వేశారు. స్థానికులు బస్సు వద్దకు చేరుకొని చిన్నారులకు సురక్షితంగా కిందికి దింపారు. వ్యవసాయ పొలానికి ఇనుప కమ్మిలాగడానికి ఏర్పాటు చేసిన రాయికి బస్సు ఆనుకోవడంతో కిందపడే ప్రమాదం తప్పింది.

విద్యుత్ వైర్లు తగిలి యువకుడి మృతి

తిరుపతి సిటీ: బండ్లవీధిలో మంగళవారం సుబ్రమణ్యం(30) అనే వ్యక్తి ఇంటి మిద్దెపైన బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. ఈస్ట్ హెడ్‌కానిస్టేబుల్ దీన దయాళ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు కస్టడీకి ధనుంజయ నాయుడు

తిరుపతి లీగల్:

ఇసుక అక్రమ రవాణా, ఇసుక చోరీ కేసుల్లో నిందితుడిగా అభియోగాలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ధనుంజయ నాయుడిని మూడు రోజులపాటు పోలీసు కస్టడీకి ఇస్తూ శ్రీకాళహస్తి కోర్టు మెజిస్ట్రేట్ శ్రీకాంత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 21న ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతులపై లారీ దూసుకురావడంతో ఏర్పేడు పోలీసు స్టేషన్ సమీపంలో 16 మంది మృతి చెందడమే కాకుండా మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై గోవిందవరానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ధనుంజయ నాయుడు, తదితరులపై ఏర్పేడు పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. ఈనేపథ్యంలో నిందితుడు ధనుంజయ నాయుడు సోమవారం శ్రీకాళహస్తి కోర్టులో లొంగిపోయారు. దీంతో న్యాయమూర్తి అతన్ని 14 రోజులపాటు జుడిషియల్ కస్టడీకి తరలిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అతను దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి కొట్టివేశారు. అతను నేరుగా కోర్టులో లొంగిపోయారని అతన్ని విచారించాల్సి ఉందని పోలీసులు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏపీపీ లత ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయమూర్తి అతన్ని బుధవారం నుంచి మూడు రోజులపాటు పోలీసు కస్టడీకి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

హైడ్రామా మధ్య ఆసుపత్రికి ?:
గుండె జబ్బు చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ధనంజయ నాయుడు తరపు న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయమూర్తి అవసరమైతే ఆసుపత్రికి తరలించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో పోలీసులు అతణ్ని రుయాసుపత్రికి తరలించినట్టు తెలిసింది. ఆసుపత్రిలో ఎందుకు చేర్చారు..? అతడు ఏ సమస్యతో బాధపడుతున్నాడు అనే విషయాలపై పోలీసులు కోర్టుకు సమాచారం అందించలేదని తెలిసింది.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...

ఇంటర్ పారా మెడికల్ కోర్సులకు గడువు పెంపు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్ పారా మెడికల్ ఒకేషనల్ కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 30వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తిరుపతి రేణిగుంట రోడ్డులోని అను ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండేళ్ల కాల వ్యవధి ఉన్న ఈ కోర్సుల్లో చేరడానికి 10వ తరగతి రెగ్యులర్, సప్లిమెంటరీ, ఓపెన్ స్కూల్ ద్వారా పాసైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఇంటర్ విద్యతో సమానమైన పారా మెడికల్ కోర్సుల్లో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్(ఎఎన్ఎం) నర్సింగ్ కోర్సు, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపి టెక్నీషియన్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, వెటర్నరీ కాంపౌండర్, టూరిజం మేనేజ్‌మెంట్ కోర్సుల్లోనూ అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌తో కూడిన ఉచిత విద్య, ప్రభుత్వ హాస్టళ్లలో వసతి సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు 0877–2239569, 94405 11697లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ గీత కోరారు.

నేడు ఎస్వీయూలో ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూ వ్యవస్థాపకులు, ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతి ఉత్సవాలను బుధవారం ఉదయం 9.30గంటలకు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ఎం.దేవరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్‌లోని విద్యార్థులు, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది పరిపాలన భవనం ఎదుట సమావేశం కావాలని సూచించారు.

రేపు విద్యాసంస్థల బంద్

చిత్తూరు కార్పొరేషన్/తిరుపతి ఎడ్యుకేషన్ : రాష్ట్రవ్యాప్తంగా గురువారం విద్యా సంస్థల బంద్ నిర్వహించనున్నట్లు అపస్మా (ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) నాయకులు, రాయలసీమ ఇంగ్లిష్ మీడియం స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.హరనాథ శర్మ, కార్యదర్శులు ఎన్.విశ్వనాథరెడ్డి, కెఎస్.వాసు తెలిపారు. కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య చేసుకోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన అపస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డిపై ఒక విద్యార్థి సంఘం నాయకులు, కొందరు వ్యక్తులు కలిసి దాడి చేయడాన్ని నిరసిస్తూ ఈ బంద్ చేస్తున్నామని పేర్కొన్నారు.

26న ప్రత్యేక గ్రీవెన్స్ సెల్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు తమ సమస్యలను విన్నవించుకునేందుకు గాను ఈనెల 26వ తేదీన ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ పీఎస్.ప్రద్యుమ్న మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కలెక్టరేట్‌లో జరిగే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు తమ సమస్యలను వినతుల రూపంలో సమర్పించుకోవచ్చని తెలిపారు.

24, 25 తేదీల్లో జాతీయ స్థాయి వర్క్‌షాప్

చిత్తూరు (కలెక్టరేట్): జాతీయ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో జీవవైవిధ్య పరిరక్షణ అనే అంశంపై జాతీయ వర్క్‌షాప్‌ను పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవాళి చర్యల వల్ల జీవవైవిధ్యానికి విఘాతం ఏర్పడి, ఏటా అనేక జీవజాతులు అంతరించిపోతున్నాయని పేర్కొన్నారు. ఉన్న వాటికి కూడా ముప్పు వాటిల్లుతున్న ప్రస్తుత తరుణంలో జీవవైవిధ్య పరిరక్షణలో తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తింపజేయడానికి ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఈ వర్క్‌షాపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు మంత్రి అయ్యన్నపాత్రుడు రాక

చిత్తూరు కలెక్టరేట్: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు బుధవారం జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన రాత్రి 9.45 గంటలకు చిత్తూరుకు చేరుకుని స్థానిక ఆర్అండ్‌బీ వసతి గృహంలో బసచేస్తారని పేర్కొన్నారు. 24న ఉదయం 7.30 నుంచి 10 గంటల వరకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారని, 11.30 గంటలకు తిరుపతి చేరుకుంటారని తెలిపారు. మధ్యాహ్నం 2.15 గంటలకు రేణిగుంట నుంచి విమానంలో హైదరాబాద్ వెళతారని తెలిపారు.

మాజీ సైనికుల పిల్లలకు ఉపకార వేతనాలు

చిత్తూరు కలెక్టరేట్: మాజీ సైనికుల పిల్లలకు 2017–18 విద్యాసంవత్సరానికి గాను ప్రధానమంత్రి ఉపకార వేతన పథకం అమలు చేస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్ఎం.బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం సంబంధిత విద్యార్థులు వృత్తి విద్య డిగ్రీ కోర్సులకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో www.ksb.gov. in అనే వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు అనంతరం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో జిల్లా సైనిక సంక్షేమ అధికారిని సంప్రదించాలని తెలిపారు. నవంబర్ ఒకటి లోపు దరఖాస్తులు పంపాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

'తిరుపతి వరాహా'కు పేరు మార్పు

యూనివర్సిటీ క్యాంపస్: శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో ఇటీవల ఆవిష్కరించిన కొత్త రకం పంది 'తిరుపతి వరాహా'ను ఎస్వీవీయూ –17గా పేరు మార్చినట్లు ఏఐసీఆర్‌పీ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల జరిగిన వర్సిటీ పాలకమండలిలో తీసుకున్న నిర్ణయానికనుగుణంగా పేరు మార్చామని పేర్కొన్నారు.


28 నుంచి హౌస్ వైరింగ్‌పై ఉచిత శిక్షణ

తిరుపతి కల్చరల్: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మెప్మా సహకారంతో ఈనెల 28 నుంచి హౌస్ వైరింగ్‌లో ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు ఆ సంస్థ సంచాలకుడు కె.విజయప్రతాప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 90 రోజుల శిక్షణకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఉచిత వసతి, భోజనంతో పాటు శిక్షణానంతరం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. పదో తరగతి చదివి 18 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు గల వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు తమ ఆధార్, రేషన్‌కార్డులు, టెన్త్ సర్టిఫికెట్, నాలుగు కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో చిత్తూరులోని సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9299103545, 9989245224లను సంప్రదించాలని విజయప్రతాప్ తెలిపారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 29,990
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,772
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 40,041
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 41.90

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి
బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫారంగేట్	రిటైల్	డ్రస్డ్	స్కిన్‌లెస్
81	91	130	144

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
335 36/224 08 °

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్




మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505, శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347
బాలసుందరం (రూరల్) - 9440939873, కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325



ఇంటిని మరిపిస్తూ.. విజ్ఞానం పెంచుతూ..











చిత్తూరు నగరంలోని కోటాచ్చేరి అంగన్‌వాడీ కేంద్రం కిండర్ గార్టెన్‌కు అసలైన నిర్వచన మిస్తోంది. ఇక్కడి చిన్నారులకు అచ్చమైన ఇంటి వాతావరణాన్ని కల్పిస్తోంది. ఇటీవల ప్రభుత్వం మోడ్రన్ ప్రీ స్కూల్ పేరిట ఈ కేంద్రం రూపురేఖలను పూర్తిగా మార్చేసింది. భవన గోడలకు వివిధ రకాల బొమ్మలు, పిల్లలను ఆకర్షించేలా పెయింటింగ్ చేశారు. అలాగే కేంద్రానికి కుర్చీలు, టేబుల్స్, జారుడుబల్ల, జపింగ్ టేబుల్ వంటి పలు రకాల ఆటవస్తువులను అందజేశారు. పిల్లల కాలక్షేపం కోసం టీవీలు కూడా ఏర్పాటు చేశారు. చిన్నారులకు మౌలిక సదుపాయాలతో పాటు విశ్రాంతి గదిని కూడా ప్రత్యేకంగా అలంకరించారు. దీంతో ఈ అంగన్‌వాడీ కేంద్రం ఇంటిని మరపిస్తూ.. విజ్ఞాన భాండాగారంగా మారింది. ఈ కేంద్రానికి వచ్చేందుకు చిన్నారులు పూర్తి ఆసక్తి చూపిస్తున్నారు. మధ్యాహ్నం సైతం ఇళ్లకు వెళ్లకుండా ఇక్కడే నిద్రిస్తున్నారు. - చిత్తూరు రూరల్

సంప్రదాయబద్ధంగా చవితి వేడుకలు

- బలవంతపు వసూళ్లకు పాల్పడితే కేసులు
- చిత్తూరు డీఎస్పీ సుబ్బారావు

చిత్తూరు అర్బన్: వినాయచవితి పండుగను ప్రజలు సంప్రదాయంగా బద్ధంగా జరుపుకోవాలని చిత్తూరు డీఎస్పీ ఎన్.సుబ్బారావు కోరారు. మంగళవారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐలు విజయకుమార్, వెంకటప్పలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్లాస్టర్ పారిస్‌తో తయారైన విగ్రహాలను, ఎక్కువగా రసాయనాలు ఉపయోగించి పెయింటింగ్ వేసే విగ్రహాలను ప్రతిష్టించవద్దన్నారు. మట్టితో తయారు చేసిన ప్రతిమలను మాత్రమే ఉపయోగించాలన్నారు. విద్యుత్ సరఫరా కోసం ముందుగా ఆ శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రోడ్లపై మండపాలు వేయడానికి మునిసిపల్ అధికారుల అనుమతి తప్పనిసరన్నారు. కేవలం భక్తి పాటలు మాత్రమే ఉండాలని.. వృద్ధులు, చిన్నపిల్లలు, విద్యా సంస్థలు ఉన్న చోట్ల సౌండ్‌సిస్టమ్ తగ్గించి వాడాలన్నారు. రాత్రులు ఎవరైనా భారీ శబ్దాలతో పాటలు పెడితే సహించేదిలేదన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడేవారిపై దోపిడీ కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఇబ్బందులు ఎదురైతే ఫోన్–100, డీఎస్పీ –9440796704, వన్‌టౌన్ సీఐ – 9440796707, టూటౌన్ సీఐ – 9491074517, పోలీస్ వాట్సప్ – 9440900005 నంబర్లకు ఫిర్యాదు చేయొచ్చన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ సుబ్బారావు, సీఐలు

కలప అక్రమ రవాణాతో కాసుల వర్షం

గుడిపాల: మండలంలో కలప అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ భూములు, అడువుల్లో ఉన్న చెట్లను యథేచ్ఛగా నరికివేస్తున్నారు. రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంతో పచ్చనిచెట్లు, ఫలసాయం ఇచ్చే వృక్షాలు నేలకూలుతున్నాయి. భారీ వృక్షాలను ఎక్కడికక్కడ నరికేస్తూ సరిహద్దులు దాటిస్తున్నారు. ముఖ్యంగా చింత, కానుగ, వేపచెట్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. గృహోపకరణాల కోసం వాటిని భారీగా నరికేస్తున్నారు. ఇటుకల తయారీకి, హోటల్లో వంటల తయారీకి కలపను తరలిస్తున్నారు. మండలంలో కలపను వ్యాపారులు కొనుగోలు చేసి తమిళనాడురాష్ట్రం కాట్పాడి, వేలూరు, ఆర్కాడ్, వాలాజాలకు తరలిస్తున్నారు. రోజుకు సుమారు 10 టన్నుల దాకా కలపను రాత్రిపూట అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సరిహద్దు ప్రాంతాల్లో అయితే పట్టపగలే కలప అక్రమ రవాణా జరుగుతుందని జనం చెబుతున్నారు.



గుడిపాలలో అక్రమంగా తరలుతున్న కలప

సమాచారం అందినా అధికారులు మౌనంగా ఉంటుండడంపై విమర్శలు వస్తున్నాయి.

అమలుకాని వాల్టాచట్టం

అనుమతి లేకుండా చెట్లు నరికినా, బోర్లు వేసినా వాల్టా చట్టం కింద కేసు నమోదు చేయాలి. పోలీసు, రెవెన్యూ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. దీంతో వాల్టా చట్టం అటకెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇష్టానుసారంగా వృక్షాలను నరికివేస్తున్నారు. గుడిపాల మండలంలో చిత్తపార, బండపల్లె, మందికృష్ణాపురం, పెరుమాళ్లకుప్పం, నారగల్లు, సీఎం కండిగలో ఈ దందా అధికంగా ఉంది.

అక్రమ రవాణాను అరికడతాం

గుడిపాల మీదుగా తమిళనాడుకు అక్రమంగా కలప రవాణా జరుగుతుందని ఇప్పటివరకు నా దృష్టికి రాలేదు. తక్షణమే రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేస్తాం. అక్రమ కలప రవాణాను అరికడతాం. అవసరమైతే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేస్తాం. అలాగే గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. స్థానికులు రెవెన్యూ, పోలీసు అధికారులకు సహకరించాలి.

- బెన్నురాజ్(తహసీల్దార్)

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

గుడిపాల: కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీఓ మల్లికార్జున, జెడ్పీటీసీ సుమతి తెలిపారు. మంగళవారం మండలంలోని నంగమంగళం స్టేట్ బ్యాంక్, గుడిపాల, 197రామాపురం, నరసింగరాయనిపేటలో ఉన్న సప్తగిరి గ్రామీణబ్యాంక్‌లకు సంబంధించి మేనేజర్లు హాజరయ్యారు. ఇందుకు సంబంధించి కాపు, బీసీ రుణాలు 179, ఎస్టీ 4, ఎస్సీ 103 యూనిట్లకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. దరఖాస్తులు మాత్రం 734 వరకు వచ్చాయన్నారు.

నిమజ్జనానికి సౌకర్యాలు కల్పించండి

చిత్తూరు అర్బన్: వినాయక నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు కల్పించాలని చిత్తూరు నగర గణేష్ ఉత్సవ సమితి నాయకులు కోరారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రమణ్యంలను కలిసి వినతిపత్రం అందజేశారు. నిమజ్జనం కోసం కట్టమంచి చెరువు వద్ద పిచ్చి మొక్కలు తొలగించాలని, విద్యుత్ లైట్లు, తాగునీరు, క్రేన్లు ఏర్పాటు చేయాలన్నారు. మేయర్‌ను కలిసిన వారిలో నాయకులు రవికుమార్, వెంకటేష్, శ్రీనివాసులు, మహేష్, వేల్‌రామ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించగలరు: 9010486622
సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి. 9010825556

చెరువుల అభివృద్ధికి నివేదికలు

- అధికారులకు కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశాలు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని కాజూరు, గంగినేని చెరువులను అభివృద్ధి చేయడానికి నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. మంగళవారం చిత్తూరు ఎమ్మెల్యే సత్యప్రభ, మేయర్ హేమలతతో కలిసి నగరంలోని పలు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. కాజూరు చెరువులో వర్షపునీరు నిల్వ ఉండేలా చూడటానికి ఎలాంటి పనులు చేపట్టాలో నివేదిక ఇవ్వాలని నీరుపారుదల అధికారులను ఆదేశించారు. అలాగే ఇరువారం వద్ద సప్లై చానల్‌ను పునరుద్ధరించాలన్నారు. గంగినేని చెరువులో మూడు ఎకరాలకుపైగా ఆక్రమణకు గురైందని ఎమ్మెల్యే చెప్పగా, ఆక్రమణలను తొలగించడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దుర్గమ్మ ఆలయం వద్ద ఉన్న సప్లై చానల్‌ను పునరుద్ధరించాలని చెప్పారు. ఎంఎస్ఆర్ కూడలిలో రోడ్డు విస్తరణ పనులు సైతం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. కలెక్టర్ వెంట శిక్షణా కలెక్టర్ కీర్తి, కార్పొరేషన్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, డెప్యూటీ మేయర్ సుబ్రమణ్యం, ఇంజినీర్లు సుబ్బరాయుడు, విజయకుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి నాగేంద్ర పాల్గొన్నారు.

వెటర్నరీ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

యూనివర్సిటీ క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో ఫిషరీ, డెయిరీ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశానికి మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఫిషరీ సైన్స్‌లో 10 పీజీ సీట్లకు, ఒక పీహెచ్‌డీ, డెయిరీలో 3 పీజీ సీట్ల భర్తీకి ఈ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎంఎఫ్ఎస్సీ కౌన్సెలింగ్‌కు 17 మంది హాజరయ్యారు. 10 సీట్లు భర్తీ చేశారు. అలాగే ఫిషరీలో పీహెచ్‌డీ కోర్సుకు సంబంధించి ఇద్దరికి కౌన్సెలింగ్‌కు నిర్వహించగా, మెరిట్ ప్రాతిపదికన ఒకరికి సీటు కేటాయించినట్టు ఫిషరీ డీన్ రమణ తెలిపారు. డెయిరీ టెక్నాలజీలో ఎంటెక్ డెయిరీ టెక్నాలజీ అందుబాటులో ఉన్న 3 సీట్లు భర్తీ అయినట్టు డెయిరీ డీన్ పద్మనాభరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీసీ హరిబాబు, రిజిస్ట్రార్ గంగరాజు, ఎస్సీ, ఎస్టీ సెల్ కో–ఆర్డినేటర్ రాంబాబునాయక్ పాల్గొన్నారు.

కక్ష సాధింపులు మానుకోండి

- నాయి బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు యానాదయ్య



మాట్లాడుతున్న యానాదయ్య, లవ్‌లీ వెంకటేశ్వరులు, పుల్లయ్య

తిరుపతి సిటీ: తిరుమల కల్యాణ కట్టలో పనిచేస్తున్న నాయిబ్రాహ్మణులపై టీటీడీ అధికారులు కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.యానాదయ్య హెచ్చరించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు టి.పుల్లయ్య, లవ్‌లీ వెంకటేశ్వరులుతో కలిసి ఆయన మాట్లాడారు. కల్యాణకట్టల్లో క్షురకులపై అక్కడున్న హోంగార్డు మొదలుకుని ఉన్నతాధికారుల వరకు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, వారం రోజులుగావేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. కల్యాణకట్టలో తలనీలాలు చెల్లిం చిన భక్తులు వారి అభిమానంతోనే ఇచ్చే రూ.10 శ్రీవారి కానుకగా భావిస్తారని, ఈ విషయాన్ని అధికారులు, విజిలెన్స్ సిబ్బంది కల్యాణకట్ట కార్మికులను నేరస్తులుగా పరిగణించడం తగదని తెలిపారు. కల్యాణకట్టలో పనిచేసే క్షురకులకు కనీసవేతనాలు, రవాణా చార్జీ లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంలో టీటీడీ అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నైట్ డ్యూటీలకు వెళుతున్న మహిళా క్షురకులు కల్యాణకట్టల్లో కనీసవసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. టీటీడీ ఉన్నతా ధికారులు స్పందించి కల్యాణకట్టల్లో క్షురకులకు ప్రతి నెలా రూ. 25 వేలు కనీస వేతనంగా చెల్లించాలని, ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, కార్యదర్శి టి. నరేష్ బాబు, మహిళాఅధ్యక్షురాలు జయంతి పాల్గొన్నారు.

పేదల స్థలం స్వాహాకు కుట్ర

- స్కావెంజర్స్ కాలనీని కాపాడుకుందాం
- అండగా ఉంటామంటూ ఎంపీ వరప్రసాద్ భరోసా
- ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతలతో కలిసి పర్యటన



తిరుపతి స్కావెంజర్స్ కాలనీలో ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీ వరప్రసాద్‌రావు, సీపీఐ నాయకులు హరినాథరెడ్డి తదితరులు

తిరుపతి తుడా: ఖరీదైన స్కావెంజర్స్ కాలనీ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఈ కుట్రను సాగనీయబోమని తిరుపతి ఎంపీ వరప్రసాద్‌రావు చెప్పారు. స్కావెంజర్స్ కాలనీలో మంగళవారం ఎంపీ వరప్రసాద్ ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతలతో కలసి పర్యటించారు. కాలనీలోని పలు వీధులను ఆయన పరిశీలించారు. అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, నగర ప్రజలు ఏకమై కాలనీ వాసులకు అండగా నిలబడి కాలనీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

పోలీసు బలగాలతో కాలనీలోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేయడం అధికారులకు తగదన్నారు. అడిగేవారులేరని బలహీనులుగా భావిస్తూ గిరిజనులపై దండెత్తడం దుర్మార్గమన్నారు. తిరుపతిలోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టు గిరిపుత్రులకు అండగా నిలబడి అధికారులకు కఠినమైన నోటీసులు జారీ చేయడం కాలనీవాసుల తొలి విజయంగా అభివర్ణించారు. హైకోర్టు 5.1 ఎకరాల స్కావెంజర్స్ కాలనీ ప్రాంతాన్ని యధా స్థితిగా కొనసాగించాలని మూడు వారాల పాటు స్టేటస్‌కో విధించిందన్నారు. అయినా న్యాయస్థానాన్ని ధిక్కరించి అధికారులు ఓ భవనాన్ని కూల్చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సంబంధిత అధికారులపై న్యాయస్థానానికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. అధికారులు ఇక కాలనీకి వచ్చి బెదిరింపులకు దిగితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వం పేదలు ఖరీదైన ప్రాంతంలో ఉండకూడదనే దురుద్దేశంతోనే కాలనీని ఖాళీ చేయిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

చట్టాన్ని గౌరవించరా ? : సీపీఐ నేత నారాయణ ప్రశ్న

ప్రభుత్వ పెద్దలకు తొత్తులుగా మారిన అధికారులు గిరిజనుల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు ఆరోపించారు. స్టేటస్‌కో ఉన్నా అత్యుత్సాహంతో అధికారులు కాలనీలోకి ప్రవేశించి ఇళ్లు ఖాళీ చేయాలని భయభ్రాంతులకు గురిచేయడం అన్యాయమన్నారు. అధికారులు గిరిజనుల పట్ల కఠిన వైఖరి అవలంభించడం సరైంది కాదన్నారు. కాలనీలోకి ప్రవేశించి ఇళ్లు ఖాళీ చేయమంటే అందరూ ఏకమై తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాలనీవాసులతో సమావేశమై చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. సీపీఐ, సీపీఎం నాయకులు హరినాథరెడ్డి, పెంచలయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల వ్యవస్థ వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎ.ఆర్.రెడ్డి

తిరుపతి సిటీ : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పడాన్ని ఇండియన్ మెడికల్ అసోషియేషన్ తరపున పూర్తిగా ఖండిస్తున్నామని ఐఎంఏ తిరుపతి శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.ఆర్.రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరాలపాటు రాత్రింబవళ్లు కష్టపడితేగానీ సమాజానికి ఉపయోగపడే వైద్యులుగా బయటకు వస్తారని, అలాంటిది రాజకీయ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం, ఓట్ల కోసం ఆర్ఎంపీ, పీఎంపీలను వైద్యులుగా చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. వారికి చట్టబద్ధత కల్పిస్తే ఇష్టమొచ్చినట్లు ప్రాక్టీసు మొదలుపెడతారని, ప్రజారోగ్యం పూర్తిగా విచ్ఛిన్నమవుతుందని పేర్కొన్నారు. 10 తరగతి కూడా అర్హత లేనివారు సమాజంలో ఇక రోజు రోజుకు పుట్టుకొచ్చి వైద్యులుగా చెలామణి అవుతారని తెలిపారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పించడంవల్ల వైద్యవృత్తిపై భవిష్యత్ తరాలకు నమ్మకం సన్నగిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఆర్ఎంపీ, పీఎంపీ వ్యవస్థలను పూర్తిగా రద్దుచేశారని చెప్పారు. ప్రభుత్వం పునరాలోచించి ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎంఏ కోశాధికారి డాక్టర్ యుగంధర్, ఉపాధ్యక్షుడు రవిరాజు పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి మెడికల్: స్విమ్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్‌స్టిట్యూట్ బ యో ఇన్ఫర్మేటిక్స్‌లో ఎమ్మెస్సీ కోర్సుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు డైరెక్టర్ డాక్టర్ పి.ఎస్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2017–18 విద్యాసంవత్సరానికి నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అర్హులైన అభ్యర్థులు హాజరుకావాలని తెలిపారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోగా స్విమ్స్ అకడమిక్ విభాగం, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగాధితిని నేరుగా కలవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9494495048 సంప్రదించాలని తెలిపారు.

25న ఓపీకి సెలవు

వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఈ నెల 25వ తేదీ స్విమ్స్‌లో ఓపీ, ఓటీలకు సెలవు ప్రకటించినట్టు డైరెక్టర్ పి.ఎస్ రవికుమార్ తెలిపారు. అయితే స్విమ్స్ అత్యవసర సేవలు యధాతథంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రోగులు గమనించాలని ఆయన సూచించారు.

ప్రిన్సిపాల్ వేధింపుల నుంచి కాపాడండి

– రోడ్డెక్కిన కాంట్రాక్టు ఉద్యోగులు, విద్యార్థులు



పీలేరు ప్రభుత్వ ఐటీఐ వద్ద రాస్తారోకో చేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బంది, విద్యార్థులు

పీలేరు : తీవ్ర వేధింపులకు గురిచేస్తున్న పీలేరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బారి నుంచి తమను కాపాడాలంటూ కాంట్రాక్టు ఉద్యోగులు, విద్యార్థులు రోడ్డెక్కారు. మంగళవారం పీలేరు శివారు ప్రాంతం తిరుపతి మార్గంలోని ప్రభుత్వ ఐటీఐ వద్ద వారు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు సిబ్బంది మాట్లాడుతూ తాము 2011 నుంచి ఐటీఐలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నామని, అయితే ఇటీవల కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ ఏ. రాజేశ్వర్‌రావు నిత్యం అసభ్యపదజాలంతో దూషిస్తున్నారని, మాట వినకపోతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తానని బెదిరిస్తున్నారని, అటెండర్లను మతం మార్చుకోమని తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. కార్యాలయానికి సంబందించి ఎటువంటి ఖర్చులు వచ్చినా కాంట్రాక్ట్ సిబ్బంది జీతం నుంచి పెట్టమని ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఐటీఐ ఆవరణలోని ఎర్రచందనం చెట్ల దుంగలు కావాలని సిబ్బందిని అడగడం, కాంట్రాక్ట్ సిబ్బందిచే బలవంతంగా సంతకాలు చేయించుకుని తీవ్ర వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న పీలేరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సమస్యను రీజినల్ డెప్యూటీ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. అనంతరం ఆందోళనకారులు పీలేరు పోలీస్ స్టేషన్‌లో ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు చేశారు.

పాఠశాలలపై 'బండ'


పిల్లలకు బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

- గ్యాస్ సిలిండర్లు కొనుగోలు చేయాలని డీఈఓ ఆదేశం
- మంజూరు కాని స్కూళ్ల నిర్వహణ గ్రాంట్
- అయోమయంలో అయ్యోర్లు

ప్రభుత్వ పాఠశాలల అయ్యోర్లకు కొత్త కష్టం వచ్చింది. ప్రతి పాఠశాలలోనూ మధ్యాహ్న భోజనం ఇకమీదట గ్యాస్ స్టౌపైనే చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ మేరకు సిలిండర్లు కొనుగోలు చేయాలని డీఈఓ ఆదేశించారు. పాఠశాలల నిర్వహణ నిధులు మంజూరుగాక ఇప్పటికే కష్టాల్లో ఉన్న ఉపాధ్యాయులకు గ్యాస్ బండ గుదిబండ కానుంది.

పెద్దతిప్పసముద్రం:

'ఇకమీదట మధ్యాహ్న భోజనం కట్టెల పొయ్యి మీద చేయడానికి వీల్లేదు.. గ్యాస్ స్టౌపైనే చేయాలి. అందుకే ప్రతి పాఠశాలలోనూ డబుల్ సిలిండర్లు ఉండాలి.. ఆ మేరకు ఏర్పాట్లు చేసుకోవాలి' ఇదీ డీఈవో శామ్యూల్ నుంచి ఎంఈఓలకు, ఉపాధ్యాయులకు వచ్చిన ఆదేశాలు. దీనికి సంబంధించి ఎస్ఎస్ఏ నుంచి నిధులు త్వరలోనే వస్తాయని, ఈ లోపు సిలిండర్లు తీసుకోవాలని చెప్పారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇప్పటికే వివిధ కార్యక్రమాలకు సొంత నిధులు వెచ్చించి అప్పులపాలై ఉన్నామని, కొత్తగా ఈ డబ్బు ఎక్కడి నుంచి తేవాలని ఉపాధ్యాయులు వాపోతున్నారు. డబుల్ సిలిండర్లు కావాలంటే కనీసం రూ.5వేలు కావాలని, ఎలా సర్దుబాటు చేయాలో అర్థం కావడం లేదని అంటున్నారు. సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రతి పాఠశాలకూ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే స్కూల్ నిర్వహణ గ్రాంట్ విడుదల చేస్తారు. ఈ ఏడాది పాఠశాలలు తెరచుకుని రెండు నెలలు ముగిసినా ఇంతవరకు నయా పైసా మంజూరు కాలేదు. ఈ క్రమంలో ఇలా అదనపు భారం మోపడంపై ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 4,579 మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి.

విడుదల కావాల్సిన నిధుల వివరాలు..

ఎస్ఎస్ఏ ద్వారా ఏటా ప్రాథమిక పాఠశాలకు రూ.5 వేలు స్కూల్ గ్రాంట్, మరో రూ.5 వేలు నిర్వహణ గ్రాంట్, ప్రాథమికోన్నత పాఠశాలకు నిర్వహణ గ్రాంట్ రూ.7 వేలు, పాఠశాల గ్రాంట్ రూ.5 వేలు, ఉన్నత పాఠశాలకు నిర్వహణ గ్రాంట్‌గా 7 నుంచి రూ.12 వేల వరకు విడుదల చేస్తారు. ఈ నిధులు ఆయా హెచ్ఎంల ఖాతాలకు జమవుతాయి. పాఠశాలల్లో విద్యుత్ బిల్లులు, చిన్న చిన్న మరమ్మతు పనులకు ఈ నిధులను వెచ్చిస్తారు. వీటికి అదనంగా ఒక్కో ఉపాధ్యాయుని ఖాతాలో ఏడాదికి రూ.500 చొప్పున వేస్తారు. ఈ నిధులతో చాక్‌పీసులు, పుస్తకాలు, స్టేషనరీ, దినపత్రికలు లాంటి వాటికి వినియోగించాల్సి ఉంది. నెలలు గడుస్తున్నా నిధులు విడుదల కాకపోవడంతో ఉపాధ్యాయులు సొంత నిధులు ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

సిలిండర్లు కొనాల్సిందే..

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్‌పీజీ డబుల్ గ్యాస్ సిలిండర్లు ఉండాలి. నిధులు ఉన్నా, లేకున్నా ఏదో విధంగా అయ్యవార్లు సర్దుబాటు చేసి కచ్చితంగా గ్యాస్ కొనుగోలు చేయాలని సమగ్రమైన ఆదేశాలు అందాయి. ఈ విషయంపై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఈ నెల 27న కలెక్టర్లతో రివ్యూ నిర్వహిస్తారని జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. స్కూల్ గ్రాంట్, నిర్వహణ గ్రాంట్ త్వరలోనే విడుదలవుతాయి.

– నారాయణ, ఎంఈఓ, పీటీఎం మండలం



ఆరుగురు బిడ్డలున్న అనాథ తల్లి


తహసీల్దార్ కార్యాలయం వద్ద చెంచమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ : నవమాసాలు మోసి, కని, పెంచి, ప్రయోజకులను చేసిన తల్లిని ఆ బిడ్డలు అనాథను చేశారు. అండగా నిలవాల్సిన వయస్సులో వీధుల పాలు చేశారని మండలంలోని పల్లమాల గ్రామానికి చెందిన చెంచమ్మ మంగళవారం తహసీల్దారు జయచంద్రకు ఫిర్యాదు చేసింది. తన భర్త గంగయ్య 10 సంవత్సరాల క్రితం మృతి చెందాడని, ఆరుగురు సంతానంలో ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారని చెప్పింది. తన పేరుతో ఉన్న ఇంటి స్థలాన్ని కుమారులు అమ్ముకున్నారని, పొలం ఆక్రమించుకుని తిండి పెట్టకుండా బయటకు పంపారని వాపోయింది. తన పేరు మీద ఉన్న పొలాన్ని ఇప్పించి న్యాయం చేయాలని వేడుకుంది.

ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం

- అధికారులకు ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ నేతలు
- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు


సర్విచెట్టి కుంటలోని ప్రభుత్వ భూమిలో అక్రమార్కులు నిర్మిస్తున్న ఇల్లు ఇదే

సోమల: మండలంలోని సూరయ్యగారిపల్లె వద్ద ఓ పార్టీకి చెందిన నేత ప్రభుత్వ భూమి ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేపట్టాడు. దీనిపై వైఎస్సార్ సీపీ నేతలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు ఆక్రమణను అడ్డుకున్నారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల వివరాల మేరకు.. పుంగనూరు, తిరుపతి ప్రధాన మార్గంలో పొదలకుంట్లపల్లెకు వెళ్లే క్రాస్ పక్కన సూరయ్యగారిపల్లె వద్ద సర్వే నంబర్ 152/1లో 2.21 ఎకరాలలో సర్విచెట్టి కుంట ఉంది. స్థలం చాలా విలువైంది కావడం, ప్రధాన రహదారికి పక్కనే ఉండటంతో ఓ నేత ఆక్రమణకు తెరలేపారు. తనకు పట్టా ఉందంటూ ఆదివారం ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించారు. దీనిపై గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేతలు తహసీల్దార్ వెంకటస్వామికి సోమవారం ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఆర్ఐ విష్ణురాం, వీఆర్వో చిరంజీవి వెంటనే నిర్మాణాలు నిలిపి వేయాలని ఆదేశించారు. ఆ స్థలాన్ని సర్వే చేశారు. ఆ స్థలం అంతా సర్విచెట్టి కుంటగా ధ్రువీకరించారు. అందులో ఎవరూ ప్రవేశించరాదని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్‌నడింపల్లె పంచాయతీ పరిధిలోని సూరయ్యగారిపల్లె వద్ద మిరపచెట్ల కుంటతో పాటు పలు కుంటలు ఆక్రమణలకు గురయ్యాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తుల సమాచారం మేరకు వివరాలు సేకరించారు. త్వరలోనే సర్వే చేసి, ఆక్రమణలు గుర్తించి, స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు.

దళారీ వ్యవస్థ, జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేయాలి



మార్కెట్ యార్డు గేటు ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

మదనపల్లె రూరల్: మదనపల్లె మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థ, జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. స్థానిక మార్కెట్ యార్డు ఎదుట జరిగిన ధర్నాకు సీపీఐ మద్దతు తెలిపింది. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీఎల్.నరసింహులు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో దళారులు, మండీ యజమానులు జాక్‌పాట్, సూట్, గేట్ అంటూ రైతుల నుంచి ఏడాదికి రూ.2,400కోట్లు దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మార్కెట్ యార్డుల్లో రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. టమాట కొనుగోళ్లలో ఇలాంటి విధానాలను రద్దు చేసి, రైతుల ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చొరవ చూపాలన్నారు. దుగ్గిరాల, పొగాకు బోర్డు మార్కెట్ యార్డుల తరహాలో దళారులు లేకుండా వ్యాపారం జరిగేలా చూడాలని కోరారు. జాక్‌పాట్ పేరుతో టమాటాలు తీసుకోవడం అన్యాయమన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కృష్ణప్ప మాట్లాడుతూ యార్డులో కమీషను 4శాతం మాత్రమే అని బోర్డులు పెట్టినా రైతుల నుంచి 10శాతం తీసుకుంటున్నారన్నారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు యండపల్లె వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసేలా రైతులు ఉద్యమించాలన్నారు. రైతు సంఘ నేతలు చంద్రశేఖర్, కుమార్, భాస్కర్, లక్ష్మీనారాయణ, రెడ్డెప్ప పాల్గొన్నారు.

కోడిగుడ్లలో పురుగులు

– అధికారులపై మండిపడ్డ ప్రజలు


గుడ్ల మధ్యలో ఉన్న పురుగులు

చౌడేపల్లె: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూలో భాగంగా విద్యార్థులకు కేటాయిస్తున్న కోడిగుడ్లు నాసిరకంగా ఉంటున్నాయి. కోడిగుడ్లలో పురుగులు వస్తుండడంతో విద్యార్థులు బెంబేలెత్తిపోతున్నారు. ఇలాంటి ఘటన మండలంలోని పెద్దకొండామర్రి ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం వెలుగుచూసింది. విద్యార్థులకు వడ్డించేందుకు టెండరుదారు సరఫరా చేసిన కోడిగుడ్లు వాసన వస్తుండడంతో కొన్ని పగులగొట్టి చూశారు. అందులో నుంచి పురుగులు రావడంతో అందరూ అవాక్కయ్యారు. ఈ విషయం తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని తమ పిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారంటూ మండిపడ్డారు. గతంలో వంట నిర్వాహకులే గుడ్లు కొనుగోలు చేసేవారని, ఇప్పుడు టెండరుదారే నేరుగా సరఫరా చేస్తుండడంతో ఈ పరిస్థితి వచ్చిందని ఉపాధ్యాయులు వివరించారు.

ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించండి


అధికారులకు సూచనలు ఇస్తున్న ఎండీ కాంతిలాల్ దండే

వి.కోట: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా జరిగే ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని రాష్ట్ర హౌసింగ్ ఎండీ కాంతిలాల్ దండే సూచించారు. మంగళవారం వి.కోట మండల పర్యటనలో భాగంగా దొడ్డిపల్లె వద్ద జరుగుతున్న సబ్సిడీ ఇళ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. పట్టణ, గ్రామీణ ప్రాంత పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఇళ్ల నిర్మాణంలో అవినీతికి చోటు లేకుండా చూసేందుకు జియోట్యాగింగ్ వేస్తున్నామన్నారు. తద్వారా ఒకే స్థలంలో మరోమారు సబ్సిడీ ఇంటి మంజూరుకు అవకాశం ఉండదన్నారు. దొడ్డిపల్లెవద్ద జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరి శీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీల్లో ఆయనతో పాటు ఎస్ఈ శ్రీరాములు, పీడీ ధనుంజయ, డీఈలు మల్లికార్జున, రామస్వామిరెడ్డి, ఎంపీపీ సులోచన, ఎంపీడీవో బాలాజీ, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి

మదనపల్లె రూరల్ : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆకాంక్షించారు. మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ సీపీ కార్మిక సంఘ నాయకుడు షరీఫ్ అధ్యక్షతన ఇందిరా వార్డు మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ 2004లో మహిళా గ్రూపుల బలోపేతానికి పావలా వడ్డీ రుణాలు, వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డిదేనన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్ స్కీం కింద పట్టణంలో స్థలాలున్న వారికే ఇళ్లు కేటాయిస్తామనడం సబబుకాదన్నారు. పట్టణంలో స్థలం కొనుగోలు చేయడం పేదలకు వీలవుతుందా అని ప్రశ్నించారు. నాలుగేళ్లుగా వడ్డీలు జమకాలేదని మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మెప్మా పీఆర్‌పీ అబ్బాస్ మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మహమ్మద్ రఫీ, సీఓ మాధవి, ఆర్‌పీ నారాయణమ్మ పాల్గొన్నారు.

WANTED
HOTEL STAFF
MANAGERS-3 persons
Minimum 2 yrs experience
HOTEL WAITERS-6 persons
CAPTAINS-3 persons
Cont : 8897455647

- ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో చిత్తూరు, రేణిగుంట చక్కెర ఫ్యాక్టరీల మూత
- నాడు వేలాదిమంది కర్షకులు, కార్మికులను ఆదుకున్న ఫ్యాక్టరీలు
- ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- పునః ప్రారంభించాలని రైతుల డిమాండ్

చెర వీడని చక్కెర ఫ్యాక్టరీలు



జిల్లాకే తలమానికంగా నిలచి మూడు దశాబ్దాల పాటు వేలాది మంది కర్షకులు, కార్మికులకు జీవనాధారంగా నిలిచిన చిత్తూరు, రేణిగుంట సహకార షుగర్ ఫ్యాక్టరీలపై తెలుగుదేశం ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. తప్పుడు నిర్ణయాలు తీసుకుని అథఃపాతాళంలోకి నెట్టింది. లాభాల బాటలో ఉన్న ఫ్యాక్టరీలను నష్టాల సాకుతో మూడేళ్ల కిందట మూసివేశారు. ఫలితంగా ఫ్యాక్టరీనే నమ్ముకుని జీవనాధారం సాగిస్తున్న వేలాదిమంది కర్షకులు, కార్మికుల బతుకులు వీధిన పడ్డాయి.

–చిత్తూరు అగ్రికల్చర్

నాడు ఆదర్శం..

చిత్తూరు సహకార షుగర్ ఫ్యాక్టరీ రైతులకు వెన్నెముకగా నిలిచింది. జిల్లాలోని రైతులు ఏటా 2.50 లక్షల నుంచి 3 లక్షల టన్నుల మేరకు చెరకును తరలించే వారు. నవంబరు నుంచి ఆరు నెలలపాటు క్రషింగ్‌కు ఒప్పంద ప్రాతిపదికన 440 మంది కార్మికులు, మరో 150 మంది పర్మనెంట్, సీజనల్ ఉద్యోగులు పని చేసేవారు. దినదినాభివృద్ధి చెందిన ఈ ఫ్యాక్టరీకి దాదాపు 13 వేల మంది రైతులు సభ్యులుగా చేరారు. ఫ్యాక్టరీని సమర్థంగా నడుపుకునేందుకు గాను అప్పటి ప్రభుత్వాలు రైతులతో కూడి పాలక వర్గాన్ని ఏర్పాటు చేశాయి. దీంతో ఫ్యాక్టరీ దశాబ్దాల పాటు లాభాల బాటలో నడుస్తూ ఇతర జిల్లాల్లోని ఫ్యాక్టరీలకు ఆదర్శంగా నిలిచింది. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఫ్యాక్టరీకి ప్రభుత్వం చేయూత నివ్వడంతో ఫ్యాక్టరీని రైతులే సమర్థంగా నడుపుకున్నారు. ఈ ప్రక్రియతో ఫ్యాక్టరీ చెరకు రైతులు, కార్మికులకు జీవనాధారంగా నిలిచింది.

నేడు....

లాభాలబాటలో నడుస్తున్న చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీని స్వార్థ ప్రయోజనాల కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో నిర్వీర్యం చేశారు. గత హయాంలోనే ఫ్యాక్టరీని నష్టాల సాకుతో ప్రైవేటు వ్యక్తులకు అమ్మేందుకు చంద్రబాబు చర్యలు తీసుకున్నారు. ఫ్యాక్టరీకి చెందిన రైతులు కోర్టును ఆశ్రయించి ఆ ప్రయత్నాలను అడ్డుకున్నారు. తరువాత 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఫ్యాక్టరీకి నిధులను కేటాయించి, రైతులను ఆదుకున్నారు. అప్పటి నుంచి 9 ఏళ్లపాటు ఫ్యాక్టరీలో నిర్విరామంగా



చెరకు క్రషింగ్ చేపడుతూ వచ్చారు. రైతులకు, కార్మికులకు మొత్తాలు, వేతనాలు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిగేవి. తిరిగి 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ ఏడాది నుంచే చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్‌కు చరమగీతం పాడారు. ఫ్యాక్టరీలో నష్టాలను చూపుతూ 2015 జనవరిలో ఏకంగా మూయించి వేశారు. ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు 350 మందిని అర్ధాంతరంగా విధుల నుంచి తొలగించి వీధులపాలు చేశారు. ఫ్యాక్టరీకి చెందిన 150 మంది ఉద్యోగులకు 43 నెలల వేతనం రూ.3 కోట్ల మేరకు పెండింగ్‌లో ఉంది. ఫ్యాక్టరీకి చెందిన వాహనాలు (ట్రాక్టర్‌లు), ఇతర యంత్రాలు, సామగ్రి విక్రయానికి కూడా చర్యలు చేపట్టారు.

రైతు గోడు పట్టని ప్రభుత్వం

అర్ధాంతరంగా మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని కర్షకులు, కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. మూడేళ్లుగా ఫ్యాక్టరీ మూతపడడంతో తాము వీధులపాలయ్యామని రైతులు, కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీని పునః ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది జూలై 17వ తేదీన చెరకు రైతులు ఫ్యాక్టరీ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆగస్టు 3వ తేదీ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులు కుటుంబాలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి, ఈ ఏడాదికి క్రషింగ్‌ను పునఃప్రారంభించాలని వారు డిమాండ్ చేస్తూ, ప్రభుత్వ వైఖరిని నిరసించారు. ఇకనైనా ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీని పునఃప్రారంభించి రైతులను, కార్మికులను ఆదుకోవడమే కాకుండా, పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





చెరకు రైతుల ఆకలి బతుకులు

గాజులమండ్యం శ్రీవేంకటేశ్వర సహకార చక్కెర కర్మాగారం దాదాపు మూడు దశాబ్దాల పాటు రైతులు,కార్మికులకు నీడనిచ్చి పోషించిన మహావృక్షం. మూడేళ్లుగా ప్రాభవాన్ని కోల్పోయింది. నష్టాల ఊబిలో కూరుకుపోయింది. సిబ్బంది జీతాలు, చెరకు తోలిన రైతులకు చెల్లింపులు ఆగిపోయాయి. కార్మికులు, చెరకు రైతుల జీవితాల్లో అంధకారం నెలకొంది. అండగా నిలవాల్సిన పాలకులు ప్రైవేటు కర్మాగారాలను ప్రోత్సహించే మోజులో రైతు సహకార కర్మాగారాన్ని నిట్ట నిలువునా ముంచేశారు. ప్రభుత్వం క్రషింగ్‌కు అనుమతులివ్వక పోవడంలో ఆంతర్యమేమిటో పరమేశ్వరునికే ఎరుక.

– రేణిగుంట

రేణిగుంట మండలం గాజులమండ్యంలో శ్రీ వేంకటేశ్వర సహకార చక్కెర ఫ్యాక్టరీని 1978లో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రారంభించారు. శ్రీకాళహస్తి, చంద్రగిరి, పుత్తూరు, తిరుపతి నియోజకవర్గాల నుంచి రైతులు చెరకును సరఫరా చేసేవారు. చివరిసారిగా 2014–15 ఆర్థిక సంవత్సరంలో క్రషింగ్ జరిగింది. 2015–16వ సంవత్సరంలో రైతుల నుంచి 80వేల టన్నుల చెరకును సేకరించినప్పటికీ ప్రభుత్వ అనుమతులు లభించక పోవడంతో క్రషింగ్ నిలిపేశారు. అప్పటి నుంచి క్రషింగ్ పూర్తిగా ఆగిపోయింది. ఈ ఫ్యాక్టరీకి చెరకును సరఫరా చేసిన సుమారు 3,500మంది రైతులకు 2015 నుంచి రూ.13.5కోట్లు చెరకు బకాయిలు ఇప్పటి వరకు చెల్లించలేదు. దీంతో రైతులు ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేసి పోరాడుతున్నారు.

విడుదలైన రూ.13కోట్ల చెల్లింపులేవీ?

రైతుల బకాయిల చెల్లింపు అంటూ ప్రభుత్వం షూరిటీ ఇస్తామని చెప్పి ఆప్కాబ్ నుంచి రుణం రూపంలో ఐదు నెలల కిందట రూ.13కోట్లు విడుదల చేస్తున్నటు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించింది. ఇప్పటి వరకు ఆ మొత్తాలు బాధిత రైతులకు చెల్లించలేదు. పరిశ్రమలో పనిచేస్తున్న 270మంది ఉద్యోగులు, కార్మికులకు రూ.4.5కోట్ల వేతనాలు గత 21 నెలలుగా చెల్లించలేదు. అలాగే రిటైర్‌మెంటు ప్రయోజనాలు కూడా ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు కల్పించలేదు.

అనుమతులివ్వని ప్రభుత్వం

ఇప్పటికిప్పుడు ప్రభుత్వం క్రషింగ్‌కు అనుమతులిస్తే చక్కెర ఉత్పత్తి గంటల్లోనే బయటకు వచ్చే పరిస్థితి ఇక్కడ కనిపిస్తోంది. ప్రభత్వం అనుమతులు ఇవ్వడం లేదు. ఫ్యాక్టరీని మళ్లీ తెరిపించాలని గతంలో కార్మికులంతా ఆందోళనలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే రోజా కూడా ఈ



ఆందోళనలో పాల్గొన్నారు. సిబ్బంది, కార్మికులంతా రెక్కలు తెగిన పక్షుల్లాగా మిగిలారు. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి సీపీఎం నేతృత్వంలో ఫ్యాక్టరీ ఎదుట రిలే దీక్షలు చేసేందుకు ఇప్పటికే నోటీసు అందించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి



అంపశయ్యపై ఉన్న గాజులమండ్యం ఎస్‌వీ షుగర్స్ కర్మాగారానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. మూడేళ్లుగా క్రషింగ్‌కు ప్రభుత్వం ఎందుకు అనుమతులివ్వడంలేదో సమాధానం చెప్పాలి. రైతులకు బకాయిలతోపాటు పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలి. కార్మికులకు ఉద్యోగ భద్రతనివ్వాలి. రైతుల సంక్షేమంతో ముడిపడిన ఇలాంటి సహకార కర్మాగారాల పురోభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందించాలి.

- డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావు, ఎంపీ, తిరుపతి

Please Open Me

నాడు ..



నేడు



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు మొదటగా దర్శనమిచ్చేది అగరంపల్లె వద్ద ఉన్న స్వాగత ద్వారం. ఈ ద్వారాన్ని 3దశాబ్దాల కిందట వైఎస్ గేటు గ్రామానికి చెందిన ఓదాత నిర్మించాడు. అప్పట్లో ఆలయానికి వచ్చే భక్తులకు మట్టి రోడ్డు, చుట్టూ పంట పొలాలు దర్శనమిచ్చేవి. ప్రస్తుతం సిమెంటు రోడ్లు, పెద్ద సంఖ్యలో భవనాలు ఏర్పడ్డాయి. -కాణిపాకం(ఐరాల)



చెత్తను కొడితే ఎరువే..

- కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ
- తిరుపతి నగరపాలక సంస్థ ముందడుగు
- అమ్మకానికి సిద్ధంగా ఎరువు
- సత్ఫలితాలిస్తున్న నూతన ప్రాజెక్టు
- ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు



వ్యర్థానికి అర్థం దొరికింది. వృథా అవుతున్న వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చని కార్పొరేషన్ అధికారులు రుజువు చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చేపట్టిన బయో చస్ట్ మిషన్ సత్ఫలితాలను ఇచ్చింది. కూరగాయల వ్యర్థాలతో ఎరువులతయారీ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఇతర మున్సిపాలిటీలు కూడా దీనిపై దృష్టిసారించాయి.

తిరుపతి తుడా : ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో చెత్త సేకరణ ఇబ్బందులను తొలగించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ తీసుకుంటున్న చర్యలు సఫలమవుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలో రోజుకు 190 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో కూరగాయల వ్యర్థాల చెత్త 12 టన్నుల వరకు ఉంటోంది. రైతుబజారు, ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రామచంద్రకట్ట కూరగాయల మార్కెట్‌తో పాటు వివిధ హోటళ్ల నుంచి కూరగాయల వ్యర్థాలు 12 టన్నుల వరకు వస్తోంది. వీటి సేకరణ, తరలింపు అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ వ్యర్థాలను చెత్తతో కలిపి ఇప్పటి వరకు డంపింగ్‌యార్డుకు తరలించేవారు. ఢిల్లీ, భూపాల్ వంటి ప్రాంతాల్లో కూరగాయల వ్యర్థాల నుంచి నాణ్యమైన సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నారు. వీటిని ఆయా నగర పరిధిలోని చెట్ల పెంపకాలకు, మిగిలిన ఎరువులను రైతులకు విక్రయిస్తున్నారు. ఈ ఎరువుల వినియోగంతో మొక్కలు, పంటలు ఏపుగా పెరుగుతుండడంతో డిమాండ్ పెరిగింది. ఈవిషయాన్ని గ్రహించిన తిరుపతి నగర పాలక సంస్థ అధికారులు తిరుపతిలో బయో చస్ట్ మిషన్ ఏర్పాటు చేయాలని భావించారు. కమిషనర్‌గా హరికిరణ్ బాధ్యతలు చేపట్టిన తొలి నాళ్లలోనే ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని చర్యలు తీసుకున్నారు. గత నెల చివరి వారంలో బయో చస్ట్ యంత్రాలను ఏర్పాటు చేశారు.

సాంకేతికతను అందిపుచ్చుకున్న యంత్రాంగం

స్మార్ట్‌సిటీ అభివృద్ధికి అడుగులు పడుతున్న వేళ తిరుపతి నగరంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని వెనుక



ఆధునిక సాంకేతికత ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రయోగాత్మకంగా కూరగాయల వ్యర్థాలతో సేంద్రియ ఎరువుల తయారీకి శ్రీకారం చుట్టారు. తొలి ప్రాజెక్టుగా చేపట్టిన సేంద్రియ ఎరువుల తయారీ ప్లాంట్ నుంచి నాణ్యతతో కూడిన ఎరువు ఉత్పత్తి చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు విజయవంతం అయ్యింది. దీంతో రాష్ట్రంలోని మిగిలిన నగరపాలక సంస్థలు తిరుపతి వైపు చూస్తున్నాయి. చెత్త పరిష్కారానికి చెక్ పెట్టడంతో పాటు దాని నుంచి సేంద్రియ ఎరువు తయారీతో కార్పొరేషన్‌కు ఆదాయం వచ్చేలా ఈ ప్రాజెక్టు ఉండడంతో అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిద్ధంగా సేంద్రియ ఎరువు

ప్రయోగాత్మకంగా రూ.16లక్షల వ్యయంతో రాయల చెరువు రోడ్డులోని రైతు బజారు, తుడా రోడ్డులోని ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో బయో చస్ట్ మిషన్లను ఏర్పాటు చేశారు. ఇందిరా ప్రియదర్శిని మార్కెట్‌లో రోజుకు 8 టన్నులు, రైతు బజారులో 4 టన్నుల కూరగాయల వ్యర్థాలు వెలువడుతున్నాయి. రోజుకు 500 కిలోలు వ్యర్థాలను మిషన్‌లో డంప్ చేస్తున్నారు. వాటికి బాక్టీరియా ద్రవాన్ని తగిన మోతాదులో కలుపుతున్నారు. ఆటోమెటిక్ విధానంలో యంత్రం వ్యర్థాలను చిన్న ముక్కలుగా కత్తరించి మిశ్రమంగా మార్చుతుంది. ఇలా20 రోజులపాటు గాలి సోకకుండా కూరగాయల వ్యర్థాలను కుళ్ల బెడుతారు. 21వ రోజు యంత్రాల నుంచి ఎరువును బయటకు తీస్తారు. 10 టన్నుల వ్యర్థాల నుంచి 3 టన్నుల వరకు ఎరువు బయటకు వస్తుంది. దీనిని నాలుగు రోజులపాటు ఎండలో ఆరబెట్టి పొడి సేంద్రీయ ఎరువుగా అందుబాటులోకి వస్తుంది.

అమ్మకానికి సిద్ధంగా ఎరువు

బయో చస్ట్ మిషన్ సత్ఫలితాలను ఇచ్చింది. తొలిదశలో రోజుకు 500 కిలోలు వేసుకునే మిషన్లను ఏర్పాటు చేశాం. వీటి నుంచి నాణ్యమైన ఎరువు తయారవుతోంది. దీనికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. మరో రెండు పర్యాయాలు ఎరువులను తయారు చేసి ఆపై మిషన్ల కెపాసిటీలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా రోజుకు 500 కిలోల కూరగాయల వ్యర్థాలు వెలువడే ప్రైవేటు సంస్థల్లోనూ వీటిని ఏర్పాటు చేయించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేంద్రీయ ఎరువుల తయారీ ప్రయోగం విజయవంతమైంది. ఎరువు కిలోధర రూ.20లుగా విక్రయించేందుకు ఏర్పాట్లు చేశాం.

- సీహెచ్ హరికిరణ్, కమిషనర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్

K.R.Hospital
ఓల్డ్ మెటర్నిటీ రోడ్డు, తిరుపతి
సాక్షి

మట్టి మేలు తలపెట్టవోయ్



రూ: 25,000 లక్కీడిప్ నగదు గెలుచుకోండి

మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మట్టి గణేశునికి జేజేలు పలుకుదాం.. మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి గణనాథుడ్ని ప్రతిష్టించి సాక్షి.. కే.ఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి. మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాలనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..

ఎకోదంత.. పర్యావరణ మిత్ర

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతి చెందిన యోగానందం

పెనుమూరు: రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన పెనుమూరు మండలంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. చిత్తూరు రూరల్ మండలం మురకంబుట్టు సమీపంలోని కోడిబుట్ట గ్రామానికి చెందిన యోగానందం(23) ద్విచక్ర వాహనంలో పెనుమూరు నుంచి చిత్తూరు వైపు వెళ్తున్నాడు. ఇదే సమయంలో సుమో చిత్తూరు నుంచి పెనుమూరు వైపు వస్తోంది. ఈ క్రమంలో ఠాణా వేణుగోపాలపురం సమీపంలోని దొడ్ల డెయిరీ మలుపు వద్ద ఈ రెండు వాహనాలు వేగంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న యోగానందం అక్కడికక్కడే మృతి చెందాడు. సుమో డ్రైవర్ పరారయ్యాడు. ఎస్‌ఐ శివాంజనేయులు యోగానందం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సుమో శ్రీరంగరాజపురం మండలానికి చెందిన వ్యక్తిదిగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్రవిడ వర్సిటీలో కళాకారుల సంబరాలు

వైభవంగా ప్రపంచ జానపద వేడుకలు


కోలాటాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు


అమ్మవారికి పొంగళ్లు పెడుతున్న మహిళలు


కేరళ సంప్రదాయ క్రీడ కలరీ పోటీలు

గుడుపల్లె: ద్రవిడ వర్సిటీలో కళాకారుల సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం ద్రవిడ వర్సిటీలోని దేశసిరి ప్రాంగణంలో ప్రపంచ జానపద దినోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఉదయం మెయిన్ గేటు నుంచి పొంగళ్లతో, డప్పు వాయిద్యాలతో తెల్లదుస్తులు ధరించి అధికారులు, కళాకారులు ర్యాలీ నిర్వహించారు. దేశసిరి ప్రాంగాణంలో మహిళలలో సంప్రదాయకంగా అమ్మవారికి పొంగళ్లు సమర్పించారు. ప్రత్యేక వంటకాలు చేశారు. పాండవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. కేరళకు చెందిన కలరి పయిట్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హరికథ, భజన బృందాలు, కోలాటాలు, డప్పు వాయిద్యాలు, ముగ్గులు, ఉట్టి కొట్టుట కార్యక్రమాలు నిర్వహించారు. ద్రౌపది మానసంరక్షణ నాటకాన్ని వర్సిటీ అధికారులు ప్రదర్శించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళాకారులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వీసీ సత్యనారాయణ, రెక్టార్ బాలసుబ్రమణ్యం, రిజిస్ట్రార్ తిరుపతిరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



ADMISSIONS

■ 10th పాస్/Inter/Polytechnic/ ITI/ డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులకు 100% ఉద్యోగ అవకాశం గల నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ ఇంజనీరింగ్ కోర్సులందు Spot అడ్మిషన్ల కొరకు సంప్ర : 9347762224. [T-863265]

■ **అను (VOC) జూనియర్ కాలేజ్, టాఫే బిల్డింగ్** RGT రోడ్డు, తిరుపతి లో10thపాస్/ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు MPHW(F) నర్సింగ్, MLT, కంప్యూటర్ సైన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫిజియోథెరపి కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్,9440511697, 0877-2239569. [T-5242]

DIRECT FINAL YEAR

■ Join direct final year & complete your course for Discontinued Students only 10th/12th All Degree, DiP, B.Tech - UGC Universitys. ✆ 9600037090, 9885534311. [T-87]

DISTANCE EDUCATION

■ X or Inter Fail or Pass లేదా 18 సం॥లు నిండిన వారు రాయలసీమ యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Com (Com. Apli), BBM చేసుకొనే ఆఖరి అవకాశం Exams in Jan/Feb R.S.Hari, TPT ✆ 9247335670 [T-412]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4084]





FLAT FOR SALE

■ **తిరుపతి-రేణిగుంట రోడ్డు నందు** R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332. [T-71]

PLOT FOR SALE

■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

■ **పెరుమాళ్ళపల్లి, తిరుపతి రూరల్ పద్మావతి గార్డన్స్-2** వెంచర్ నందు ప్లాట్ నెం.192లో 50 అంకణములు అమ్మబడును. ✆ 7780477640, 9866375840. [T-5207]

■ **తిరుపతి నరసింహతీర్థం రోడ్డు మహతికి** దగ్గరG+5 (16.800 Sqft) 40 Executive PGరూమ్స్,అటాచ్‌బాత్‌రూం,లిఫ్ట్, పార్కింగ్, మినరల్ వాటర్, జనరేటర్, సోలార్ వాటర్ హీటర్ సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును.✆ 99499 29883, 98490 96613. [T-2256]

ASTROLOGY




NUMEROLOGY

■ పేరులోఒకఅక్షరం మార్పుద్వారా అదృష్టాన్ని పొందండి. సమస్య ఏదైనా పరిష్కారం ఒక్కటే అదే పవర్ ఆఫ్ న్యూమరాలజి. డా॥నెహ్రు, డా॥ కిరణ్‌నెహ్రు,న్యూమరాలజిస్ట్, 9392426726. [T-863014]

■ **ఈశ్వరి జ్యోతిర్వాస్తు కేంద్రం.** లక్షజాతకాల పరిశోధనా సంస్థ, Since:1996 మీ ఇంటి వాస్తు మరియు మీ సమస్యలకు చక్కటి పరిష్కారము, పుట్టినతేది లేని వారికి కూడా చెప్పబడును.9848206616. [T-863269]

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ।।2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కొంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■ **మెనపువత్తులు తయారుచేసి రోజుకు** అధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకులు మేమే ఇస్తాం, కొంటాం. No Charges. సంప్ర॥ శాంతి క్యాండిల్స్. సెల్: 7550180671, 7550180681 [K-614437]

HEALTH CARE



WEIGHT LOSS

■ **5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG** ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

MARRIAGE SERVICES



MARRIAGE CONSULTANCY


■ కరణ (డైవర్సీ)/40y/M.Tech, Ph.D/ ప్రొఫసర్ అందమైన వరునకు వధువు కావలెను మరిన్ని వివరములకు సంప్ర: 9908880082, 9848551099, తిరుపతి [T-845814]

TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■తేది -2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9కావేరి పుష్కరాలు3రో. 3,500/- (తమిళనాడు),18/9కావేరిపుష్కరాలు5రో. 5,500/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845980]



■ GST, CDSL Approval / GST Suvidha కేంద్రాలకు చిత్తూరు జిల్లా ఏరియాల వారిగా Franchisees ఇవ్వబడును. ✆ 9177800021, 9121499729. [T-845874]

■ MIS Exeutive for Tirupati- Excellent Knowledge in MS Excel, MS Office & Database mgmt. Corporate Company, Sal: 25,000/- Send CV to pavan2525@gmail.com [T-845987]

■ **Delivery Boys for Cordial Couriers** Take Home: Rs.12000/- - Rs.15000/- *T&C Including Allowances & Incentives, Requirment: Bike, Driving Licence, Smart Phone ✆ 8096977706 [T-2980]

■ **చిత్తూరు జిల్లా మహల్** BSA హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. అనుభవము కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 9440449625 [T-2981]

■**కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో** పనిచేయుటకు 39 స్త్రీ/పు.లు కావలెను.జీ:9600+DA 4200 +ఫ్రీరూం,అ:SSC/ఇంటర్/డిగ్రీP/F. సింధూ ప్రమోషన్స్,K.K.Layout,TPT, 9704418848. [T-863270]

■**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో** పర్మినెంట్ ఉద్యోగాలు కలవు. Fixed Salary, Bonus, PF, ESI కలవు. Q: Inter, Age: 23 yrs Above, Cont: 9989866930 [T-845988]

■ **తిరుపతి** ప్రకాశం రోడ్డు SVIMMS No.2 మెడికల్ షాపు నందు పనిచేయుటకు యువతి యువకులు కావలెను Freshers 4000 to 6000/-, Experience 6,000 to 9000/- ✆ 7013247387, 7989346131 [T-845986]

■**సరైనఉద్యోగం కోసంఎదురుచూస్తున్నారా!** ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలుకల్పించబడును.సంప్ర:Grow Center, Opp.Palani Theatre, R.C. Road, Tirupati,✆9177763174, 7032649950. [T-4081]

■ **బెంగుళూరు,** Hyd, **చెన్నై నందు** ప్రముఖ MNC కంపెనీలలో MBA, MCA, B.Tech,M.Tech,Diploma, ITI వారికి జాబ్స్‌కలవు.✆ 7093976549. [T-2679]

■ **తిరుపతి** శ్రీదేవి కాంప్లెక్స్‌లోని దినపత్రిక కార్యాలయంలో పనిచేయుటకు ఫోటోగ్రాఫర్లు DTP ఆపరేటర్స్, ఆఫీస్ బాయ్స్ (అటెండర్స్) కావలెను. ✆ 9393554569. [T-863272]

■SSC/Inter **చదివిన అభ్యర్థులకు** కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ ద్వారా & డిగ్రీ/B.Tech వాళ్ళకు ప్రైవేట్ బ్యాంకులలో ఉద్యోగాలు కలవు.S:SSC to Inter (10,000),డిగ్రీ/ B.Tech (20,000 to 25,000). ✆ 9000180616. [T-2686]

■ Meat and Eat Family Restuarant నందు పనిచేయుటకు Inter చదివిన అమ్మాయిలు /అబ్బాయిలు కావలెను. Sal: 7 to 10,000 . ✆ 9963747404. [T-5237]

■ **తిరుపతి ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు** అనుభవం కల్గిన మేనేజర్స్ జీ:8000, రూం బాయ్స్, జీ:5,500 కావలెను. రూం + భోజన వసతి, ✆ 8309558796. [T-2687]

■ **తిరుపతిలో** ప్రముఖ అడ్వటైజింగ్ ఏజెన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25సం॥లోపు యువకులు కావలెను .జీతం:8000 + T.A + D.A ,సంప్రదించండి:94914 75577. [P- 2677]

■ **తిరుపతిలో పేపర్ రోల్స్** తయారు చేసే కంపెనీలో పనిచేయుటకు బాయ్స్ కావలెను. వయస్సు: 25 సం॥లోపు, అరుణచల పేపర్ రోల్స్, బేరివీధి, తిరుపతి ✆ 9989264478. [T-5244]

■ **చిత్తూరు జిల్లా కలకడ పట్టణంలో** బ్యాంకు నందు నైట్ వాచ్‌మెన్‌గా పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్ అర్జంటుగా కావలెను. రోజుకి 8 గం॥ డ్యూటీ సెల్: 9182049063 [T-5243]

■ **Wanted** M.Sc & B.Sc Nursing Faculty. Attractive Salary, Food & Accommodation Free. Tpt. Cell: 9701893939, 7207273333 [T-5249]

■**SCB** చికెన్ & మటన్ స్టాల్ నందు పనిచేయుటకు అనుభవము గల కట్టర్లు కమ్ డ్రస్సింగ్ చేయువారు కావలెను. జీతం : 12,000/- రూం + భోజనం ఫ్రీ. ఆసక్తిగల వారు తమ బయోడేటా + ఆధార్ కార్డుతో ఇంటి పెద్దవారిని తీసుకొని నేరుగా సంప్ర దించండి. 26-8-2017 లోపు జాయిన్ అయ్యే వాళ్ళు మాత్రమే ఫోన్ చేయండి. సంజయ్ గాంధీ నగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు. ఫోన్ : 0861-2327867, 97004 27869. [NA-9691]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాడు జమిందారులు.. రాజులు దేవాలయాలు నిర్మించారు.. వాటి ఆలనా పాలన కోసం వేలాది ఎకరాల భూములు ఆలయాల పేరిట రాశారు. ఆ పొలాల ద్వారా వచ్చే ఆదాయంతో ఆయా గుడుల్లో ధూప,దీప నైవేద్యా లకు పోగా మిగిలిన సొమ్ముతో అర్చకు లు జీవనం సాగించేవారు. కాలక్రమం లో ఆ మాన్యం భూములు అన్యాక్రాంత మయ్యాయి. సంబంధిత అధికారులు, పాలకులు ఆక్రమణల గురించి పట్టించుకోవడం లేదు.

- వేలాది ఎకరాలు అన్యాక్రాంతం
- దేవాదాయశాఖ ఆదాయానికి గండి
- పట్టించుకోని అధికారులు

మాన్యం.. అన్యాక్రాంతం



ఆక్రమణకు గురైన పుత్తూరు శివాలయం భూములు

చిత్తూరు రూరల్: జిల్లాలో పలు ఆలయాల మాన్యం భూములు అన్యాక్రాంతమయ్యాయి. జిల్లాలో దేవా దాయశాఖ పరిధిలో 6ఏ విభాగంలో 9 ఆలయాలు, 6బీలో 30, 6సీలో 3133, 6డీలో 33 మొత్తం 3,205 ఆలయాలు ఉన్నాయి. వీటికి 24,398 ఎకరాల మా న్యం భూములు ఉన్నాయి. ఈ భూముల్లో అర్చకుల ఆధీనంలో 3,764 ఎకరాలుండగా, లీజుకు ఇచ్చిన భూమి 2,326 ఎకరాలు, అటవీ ప్రాంతం, గుట్టలు కలిపి 4,610 ఎకరాలు, ఖాళీ స్థలం 5,271 ఎకరాలు, అక్రమణకు గురైన భూములు 9 వేల ఎకరాలు ఉన్న ట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

సింహభాగం శ్రీకాళహస్తిలోనే ఆక్రమణ

శ్రీకాళహస్తి రెవెన్యూలోనే సింహభాగం మాన్యం భూ ములు ఆక్రమణలో ఉన్నాయి. తిరుపతి పరిధిలో 1500 ఎకరాల ఆలయ భూములను అక్రమార్కులు ఆక్రమించుకున్నారు. అలాగే కుప్పంలో 30 ఎకరాలు, తవణంపల్లెలో 15 ఎకరాలు, రామసముద్రంలో 228 ఎకరాలు, ఏర్పేడులో 37, సత్యవేడు 40, కురబల కోటలో 100 ఎకరాలు, మదనపల్లెలో 43, శ్రీకాళహస్తి లో 2 వేల ఎకరాలు, పుత్తూరు శివాలయం భూములు కూడా ఆక్రమణలకు గురయ్యాయి. ఇతర మండలాల్లో నూ చిన్నా చితక అక్రమణలు చోటు చేసుకున్నాయి.

అక్రమార్కుల జేబుల్లోకి రూ.కోట్లు

దేవాలయాలకు చెందిన భూముల్లో కొంత మంది ఏటా దర్జాగా పంటలు సాగు చేసుకుంటూ శిస్తు, కౌలు చెల్లించుకుండా, ఇతరత్రా వాటికి ఉపయోగించుకుం టూ రూ.కోట్లు స్వాహా చేస్తున్నారు. ఆయా ప్రాంతాల ఆలయ పూజారులకు కేటాయించిన భూములను సై తం పెత్తందార్లు కబ్జా చేసుకోవడంతో దేవుళ్లకు ధూప దీప నైవేద్యాలు కరువయ్యాయి.

టీడీపీ నాయకుల అండ

కోట్లాది రూపాయల విలువ చేసే వేలాది ఎకరాల దేవాలయాల భూములను కబ్జా చేసిన అక్రమార్కు లకు టీడీపీ నేతల అండదండలు ఉన్నాయన్న ఆరోప ణలున్నాయి. ఈ బలంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలున్నాయి.

అధికారుల అలసత్వం..

అధికారుల అలసత్వం కారణంగా ప్రస్తుతం భూము లు ఉన్నయో..లేదో కూడా తెలియని పరిస్థితి. ఈ భూముల్లో చాలా వరకు పెత్తందారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. భూములను అనుభవిస్తూ దేవుళ్లకే శఠ గోపం పెడుతున్నారు. వారిపై దేవదాయదాయశాఖ ఆధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక చూసీ చూడ నట్లు వ్యవహరించడం విచారకరం, ఇప్పటికైనా అధికారులు స్పందించి మాన్యం భూములు స్వాధీనం చేసుకుని, ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలు కోరుతున్నారు.

సర్వే చేస్తున్నాం

జిల్లాలో దేవదాయ శాఖ భూములు వివరాలను సర్వే చేస్తున్నాం. మండలాల వివరాలను సేకరిస్తు న్నాం. నిర్ణీత సమయంలో వేలం పాట, తదితర కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నాం. అక్రమా లకు పాల్పడిన వారిపై తప్పక చర్యలు తీసు కుంటాం. **-కస్తూరి, ఏసీ, దేవదాయశాఖ**

సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పంటల సాగు

చిత్తూరు (అగ్రికల్చర్): సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పంటల సాగును చేపట్టాలని ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాశంకర్ అన్నారు. మంగళ వారం స్థానిక ఏపీఎంఐపీ కార్యాలయంలో రైతులు, పండ్ల పరిశ్రమల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఈ ఏడాదికి లక్ష హెక్టార్లలో బిందు సేద్యం విధానం చేపట్టాలని, 40 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలను సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇందుకు అనుగుణంగా ఆయా ప్రాంతాల వారీగా వాతావరణానికి అను కూలంగా, లాభసాటిగా ఉండే పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకో వాలన్నారు. పంటలకు మార్కెటింగ్ సౌకర్యంతోపాటు దిగుబడి, డిమాం డ్ ఏ మేరకు ఉంటుందో ముందస్తుగా గుర్తించాలన్నారు. ఈ సమావేశం లో ఉద్యానశాఖ డీడీ సరస్వతి, ఏడీ సుభాని, రైతు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు, పండ్ల పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

అటవీ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

చిత్తూరు కార్పొరేషన్: పశ్చిమ డివిజన్‌లో రూ.1.75 కోట్లతో జరుగుతున్న పనులను వేగవంతంగా చేయాలని డీఎఫ్‌ఓ చక్రపాణి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో నిర్వ హించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నీరు–ప్రగతి, నీరు–చెట్టు పనుల్లో భాగంగా రూ.80 లక్షలతో 1.50 లక్షల మీటర్లు కందకాలు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 1.20 లక్షల మీటర్లు పూర్తి చేశామన్నారు. రూ.80 లక్షలతో నాలుగు వందల నీటికుంటలు ఏర్పాటు కుగాను ప్రసుత్తం 350 కుంటలు పూర్తి చేశామని చెప్పారు. అలాగే రూ.15 లక్షలతో 500 రాతి అడ్డుకట్టలు నిర్మించడానికి అనుమతులు లభించా యని, ఆ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. డివిజన్‌లో ప్రహరీ గోడ లేని 300 పాఠశాలల చుట్టూ బయో పెన్సింగ్ ఏర్పాటులో భాగంగా 100 పాఠశాలలకు పెన్సింగ్ పూర్తి చేసి, నర్సరిలో 70 వేల మొక్కలు నాటామన్నారు. డివిజన్‌లో బీట్ ఆఫీసర్లు వారి బీట్స్ పరంగా నెలకు ఎన్ని కిలోమీటర్లు తిరగారు, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నారా? లేదా అన్న విషయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. కార్యక్ర మంలో సబ్‌డీఎఫ్‌ఓ ధర్మరాజు, డీఎఫ్‌ఓలు మాధవరావు, కాళ్లప్ప నాయుడు, గోవిందరాజులు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రజలకు చైతన్యం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డెప్యూటీ కమిషనర్ డాక్టర్ విజయలక్ష్మి

చిత్తూరు అర్బన్: నిత్యం ప్రజల్లో తిరుగుతూ ఆరోగ్యంపై వారికి చైతన్యం కల్పించాలని వైద్య విధాన పరిషత్ డెప్యూటీ కమిషనర్ డాక్టర్ విజయలక్ష్మి వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం అధికారుల సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదు లపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ఇక జిల్లాలో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. డీఎంఅండ్ హెచ్‌ఓ విజయగౌరి మాట్లాడుతూ గ్రామాల్లోని నీటినిల్వ ట్యాంక్‌లను క్లోరినేషన్ పద్ధతిలో శుభ్రం చేయాలన్నారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్‌ను సరైన పద్ధతిలో ఉపయోగించాలన్నారు. హైరిస్క్ కేసులను గుర్తించి, వారి కేస్ షీట్‌లో పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ సరళమ్మ, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అరుణ సులోచనదేవి, వైద్యాధికారులు రమేష్‌బాబు, సురేష్, ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పట్ట పగలే చోరీ

గంగాధరనెల్లూరు: మండలంలోని ఎల్లమరాజుపల్లె సమీపంలోని శ్రీకన్యకల కాలనీ వద్ద మంగళవారం పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఉన్న రూ.15 వేలు నగదు, మూడు సవర్ల బంగారు నగలు, ఓ మోటార్ సైకిల్‌ను తీసుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. కాలనీకి చెందిన సతీష్ టైల్స్ వేసే పనికి వెళ్లగా అతని భార్య ఓ షూ కంపెనీలో ఉద్యోగానికి వెళ్లింది. ఈ క్రమంలో ఇంటికి వేసిన తాళం పగులకొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఇంటిని పరిశీలిస్తున్న పోలీసు సిబ్బంది

ఏపీ సీడ్స్ కార్యవర్గ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- ఈనెల 31వరకు నామినేషన్ల స్వీకరణ
- సెప్టెంబర్ 4 వరకు ఉపసంహారణ
- 5న గుర్తుల కేటాయింపు
- సెప్టెంబర్ 22న ఎన్నికలు

శ్రీకాళహస్తి: రాష్ట్రవిత్తన శుద్ధి సంస్థ(ఏపీ సీడ్స్) కార్య వర్గ ఎన్నికలు నిర్వహించడానికి ఎట్టకేలకు సోమవా రం రాత్రి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఈ మేరకు ఆ ఉత్తర్వులు శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కార్యాలయానికి చేరాయి. దీంతో మంగళవారం ఐదుగురు నామినేషన్లు వేయడానికి దరఖాస్తులు తీసుకున్నారు. అంతేకాదు ఏపీ సీడ్స్‌లో గతంలో గోతాలు, రుణ బకాయిలు ఉం టే వాటిని చెల్లించి, క్లియరెన్స్ తీసుకున్నారు. ఈనెల 31వ తేదీ వరకు నామినేషన్లు వేయడానికి అవకాశం ఉంది. సెప్టెంబర్ 4వ తేదీ లోపు ఉపసంహరణ చేసు కోవాల్సి ఉంది. సెప్టెంబర్ 5వ తేదీన ఎన్నికల బరిలో ఉన్న వారికి గుర్తులు కేటాయిస్తారు. సెప్టెంబర్ 11వ తేదీ ప్రాక్సీ ఓట్లు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 19వ తేదీన ప్రాక్సీ ఓట్లు పరిశీలన చేస్తారు. 22వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తారు. 26వ తేదీన ఓట్లు లెక్కింపు కార్యక్రమం ఉంటుందని ఏపీసీడ్స్ జిల్లా మేనేజర్ శ్యామలాబాయ్ తెలియజేశారు.

ఆంధ్రకేసరి జయంతిని పండుగలా చేయండి

చిత్తూరు కలెక్టరేట్: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను అన్ని పాఠశాలల్లో పండుగలా జరపాలని ఇన్‌చార్జి జిల్లావిద్యాశాఖ అధి కారి శామ్యూల్ ఆదేశించారు. బుధవారం టంగుటూరి జయంతిని పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ, ప్రైవే టు, కార్పొరేట్ పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని కోరారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

తిరుపతిలీగల్: రాష్ట్ర న్యాయవాదుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మంగళ, బుధవారాల్లో న్యాయవాదులు రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరిం చనున్నట్టు న్యాయవాదుల సంఘం తిరుపతి శాఖ అధ్యక్షుడు చెన్నకేశవులురెడ్డి తెలిపారు. 2012 సంవత్సరంలోపు ఉన్న కేసులను కింది కోర్టు 2018 మార్చి లోపు పరిష్కరించాలని ఉత్తర్వులు జారీ చేసిందని, దీంతో కోర్టులు రోజువారీ వాయిదాలు వేస్తూ వచ్చాయన్నారు. న్యాయవాదులు, న్యాయమూర్తులకు వృత్తిపరంగా ఒత్తిడి పెరిగిందన్నారు. ఈ విషయాన్ని ఉన్నత న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లడానికి విధు లు బహిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన తెలిపారు. మౌలిక వసతులు, న్యాయమూర్తుల నియామకాలు చేపట్టకుండా కేసులు పరిష్క రించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ఉన్నత న్యాయస్థానాలు సమస్యలను పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని చెన్నకేశవులురెడ్డి కోరారు.

స్తంభించిన బ్యాంకు సేవలు

- ఆగిన రూ.వెయ్యి కోట్ల లావాదేవీలు
- జిల్లావ్యాప్తంగా ఉద్యోగుల నిరసన



చిత్తూరులో బ్యాంకు ఉద్యోగుల నిరసన

చిత్తూరు కలెక్టరేట్: ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యో గులు మంగళవారం సమ్మెలో పాల్గొనడంతో జిల్లా వ్యాప్తంగా బ్యాంకు సేవలు స్తంభించాయి. మొత్తం 27 బ్యాంకుల పరిధిలోని దాదాపు 500 బ్రాంచ్‌లకు చెందిన సుమారు 6 వేల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఉదయం నుంచే బ్యాంకులు మూతప డడంతో దాదాపు రూ.వెయ్యి కోట్ల మేరకు లావాదే వీలు స్తంభించాయి. వీటితో పాటు ఏటీఎంలు కూడా సుమారు 70 శాతం మేరకు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బ్యాంకు లు, ఏటీఎంలు మూతపడడంతో ఖాతాదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆలిండియా బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో భాగంగా జిల్లాలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. బ్యాంకు ఉద్యో గులు ఆయా బ్రాంచ్‌ల ఎదుట ధర్నాలు నిర్వహించి నిరసనలు తెలియజేశారు. ఇందులోభాగంగా చిత్తూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన బ్రాంచ్ ఎదుట ఉద్యోగులందరూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకులను విలీనం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేసి, వాటిని ప్రైవేటీకరించేందుకే ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ సమ్మెలో యూనిటైడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఆఫీసర్స్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి టీవీఎస్ నాయుడు, నాయకులు జయకుమార్, గణేష్, హరిప్రసాద్, చంద్రశేఖర్, నీలకంత, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయానికి ప్రాముఖ్యత

• కలెక్టర్ ప్రద్యుమ్న



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో సేంద్రియ పద్ధతిలో పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంటల సాగులో సేంద్రియ వ్యవసాయ విధానం చేపట్టడం వల్ల నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో రైతులకు సేంద్రియ పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. పట్టు పురుగుల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. ఇందుకు అవసరమైన పరికరాలను 70 శాతం రాయితీతో అందించడం జరుగుతుందన్నారు. రైతులు పట్టు ఉత్పత్తికి ముందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కీర్తి, జేసీ–2 చంద్రమౌళి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు న్యాయవాదుల విధుల బహిష్కరణ

చిత్తూరు అర్బన్: చిత్తూరు న్యాయస్థానాల సముదాయంలో రెండు రోజుల పాటు విధులను బహిష్కరించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులికల్లు రవీంద్రనాథ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 2015వ సంవత్సరానికి మునుపు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను రోజువారీ పద్ధతిలో పరిష్కరించాలని రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యానించడాన్ని నిరసిస్తూ విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించుకోవడానికి న్యాయవాదులు ఎప్పుడూ సానుకూలంగా ఉన్నారని, కానీ రోజువారీ పద్ధతి అని చెప్పడం వల్ల కక్షిదారులకు న్యాయం జరగదన్నారు. అందుకే బుధ, గురువారాల్లో విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



వస్తు సామగ్రిని అందజేస్తున్న చిరంజీవి అభిమానులు

చిత్తూరు రూరల్: మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని చిత్తూరు నగరంలోని ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అభిమాన సంఘం గౌరవ అధ్యక్షుడు మండిసుధా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక శిశు విహార్‌కు కావాల్సిన వస్తు సామగ్రిని వితరణగా అందించారు. 25 మంది అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో శరవణ , బుజ్జి, వేణు, రమేష్, భరత్, నాని, చైతన్య, రాకేష్, సునీల్, సూరి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ సిబ్బందికి గుర్తింపు కార్డులు

చిత్తూరు కలెక్టరేట్: కలెక్టరేట్‌లో విధులు నిర్వహించే రెవెన్యూ సిబ్బందికి మంగళవారం డీఆర్వో రజియాబేగం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కలెక్టరేట్ రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన గుర్తింపుకార్డులను ఆమె అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విజయసింహారెడ్డి, కలెక్టరేట్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథి, కార్యదర్శి హేమాద్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్తంభించిన తపాలా సేవలు

చిత్తూరు కార్పొరేషన్:

తమ సమస్యల పరిష్కారం కోసం జీడీఎస్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 7వ రోజు కొనసాగింది. మంగళవారం ఉద్యోగులు నగరంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారంగా డివిజన్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 374 బ్రాంచ్ పోస్టల్ ఆఫీసులు(బీవో) పని చేయకపోవడంతో పల్లెవాసులు అవస్థలు పడ్డారు.

• నిలిచిపోయిన ఉత్తరాల బట్వాడా
• 7వ రోజు కొనసాగిన దీక్ష

• డివిజన్‌లో మొత్తం రెండు ప్రధాన తపాలా కార్యాలయాలు, ఐదు ఉప తపాలా ప్రధాన తపాలా కార్యాలయాలు, 374 బ్రాంచ్ తపాలా కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో కేవలం రెండు ప్రధాన, ఐదు ఉప తపాలా కార్యాలయాలు మాత్రమే పనిచేస్తున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా బట్వాడా ఆగిపోయింది. ఉత్తరాలు, మనీయార్డర్స్, అకౌంట్స్ లావాదేవీలు, స్పీడ్, రిజిస్టర్ పోస్టులు చేసుకోవాలంటే దూరంలో ఉన్న ప్రధాన, ఉప తపాలా కార్యాలయాలకు రావాల్సిందే. ఉదాహరణకు యాదమరి, గుడిపాలలో నివాసం ఉండే వ్యక్తులకు ఉత్తరం, మనీయార్డర్ వచ్చి ఉంటే వారు చిత్తూరులోని తపాలాశాఖ కార్యాలయానికి వచ్చి ఆధార్ చూపించి సేవలు పొందాల్సి ఉంది. వినియోగదారుడు తన ఖాతాలో డబ్బులు వేసుకోవాలన్న కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.
• డివిజన్‌లో దాదాపు 800 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. ఉన్న ఏడు తపాలాశాఖ కార్యాలయాల ద్వారానే సేవలు కొనసాగించాల్సిన పరిస్థితి. దీంతో ఉత్తరాల బట్వాడా సక్రమంగా జరగడం లేదు. పనిచేస్తున్న తపాలాశాఖల్లో అదనపు భారం పడటంతో ఉద్యోగులు అవస్థలు పడ్డారు.



చిత్తూరులో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న జీడీఎస్‌లు



పేరుకుపోయిన ఉత్తరాలు

జీడీఎస్‌ల డిమాండ్లు ఇవే:

జీడీఎస్‌లను సివిల్ సర్వెంట్ హోదా ప్రకటించాలి. పని గంటలు 8గా నిర్ణయించాలి. పింఛన్ సదుపాయం కల్పించాలి. కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలి. ఏడో వేతన సంఘం సిఫార్సుల మేరకు జీతాలు ఇవ్వాలి. మూడు శాతం ఇంక్రిమెంట్లు ఇచ్చి మహిళా ఉద్యోగులకు 26 వారాలు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి.

సేవలు కొనసాగిస్తున్నాం..

జీడీఎస్ ఉద్యోగులు మాత్రమే సమ్మెలో ఉన్నారు. ప్రసుత్తానికి ప్రధాన, ఉప తపాలా కార్యాలయాలు ద్వారా సేవలు అందిస్తున్నాం. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పోస్టుమన్‌ల ద్వారా సేవలు అందిస్తున్నారు.

- విజయ్‌కుమార్, ఎస్‌ఎస్పీ తపాలాశాఖ.

నత్తనడకన ఉపాధి పనులు

• బిల్లులు అందక ఇబ్బంది పడుతున్న కూలీలు
• వలసబాట పడుతున్న వైనం

గుడిపాల:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మంజూరైన పనులు మండలంలో నత్తను తలపిస్తున్నాయి. దీనికితోడు పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను కూడా చెల్లించకపోవడంతో కూలీలు నగరాల బాట పడుతున్నారు. చాలామంది కూలీలు చెన్నై, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లడం జరుగుతోంది. అలాగే మండలంలో పంట సంజీవని పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి. మండలంలో 27 పంచాయతీలు ఉండగా దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఉపాధి పనులు ఆగిపోయాయి. దీనికితోడు మండలంలో కేవలం 18మంది మాత్రమే ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉండడంతో పనులకు కూలీలను రప్పించడం, పనులను గుర్తించడం కష్టంగా మారింది. వేల సంఖ్యలో జాబ్‌కార్డుదారులుండగా వందల సంఖ్యలో కూడా కూలీలు పనులకు హాజరవడం లేదు. చాలా పల్లెల్లో మరుగుదొడ్ల బిల్లులు కూడా మంజూరు కాకపోవడంతో పనులు ఎక్కడికక్కడ ఆగిపోతున్నాయి.



ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలు

పనులకు వెళ్లలేదు

నాలుగు వారాలుగా ఉపాధి పనులకు వెళ్లాం. ఇంతవరకు బిల్లులు అందజేయలేదు. అడిగితే బ్యాంకు ద్వారా వస్తుంది అంటున్నారు.. కానీ ఇంతవరకు రాలేదు. నాకు సుమారు రూ. 5వేలు రావాల్సి ఉంది. దీంతో ఇల్లు గడవడం కష్టంగా ఉంది. అందుకే ఉపాధి పనులకు వెళ్లడం లేదు.

- శేఖర్(కొత్తపల్లె, కూలి)

జాప్యమవుతున్న మాట వాస్తవమే

మండలంలో కొన్ని గ్రామాల్లో కూలీలకు బిల్లులు చెల్లించడంలో జాప్యం జరుగుతోంది. అన్ని రికార్డులను పై స్థాయికి పంపించడం జరిగింది. వారంరోజుల్లో బిల్లులన్నింటినీ కూలీలకు ఇచ్చే విధంగా చూస్తాం. ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్య వల్ల కొన్ని గ్రామాల్లో పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వలసలు వెళ్లకుండా ప్రతి ఒక్కరికీ పనులు కల్పిస్తాం.

-అమరనాథరెడ్డి(ఉపాధిహామీ, ఏపీవో)

జెడ్పీ ఉద్యోగి మృతికి సంతాపం



వడివేలు కుటుంబీకులకు నగదు అందజేస్తున్న సీఈఓ రవికుమార్‌నాయుడు

చిత్తూరు అర్బన్: నగరంలోని జెడ్పీ కార్యాలయంలో కాపలాదారుడిగా పనిచేస్తున్న సి.వడివేలు (39) మంగళవారం మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులను జెడ్పీ సీఈఓ రవికుమార్‌నాయుడు పరామర్శించారు. అంత్యక్రియల కోసం రూ.15 వేలను అందజేశారు. సీఈఓ వెంట జెడ్పీ ఉద్యోగులు ప్రభాకర్‌రెడ్డి, నాల్గవతరగతి ఉద్యోగులు ఉన్నారు.

వెండితెర	తెలుగు/తమిళం
విజయలక్ష్మి	– నేనే రాజు నేనే మంత్రి
శ్రీగురునాథ	– ఫిదా
రాఘవ	– లై
దేవి	– ఆనబెల్ క్రియేషన్
చాణుక్య	– ఆనందో బ్రహ్మ
ఎంఎస్ఆర్	– జయ జానకి నాయక
ఆనంద	– భైరవ (త)
వెంకటేశ్వర	– పొదువాగ యన్ మనసు తంగం (త)

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యుమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుధియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్టాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బ్యాల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణీ

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనపావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సిగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మా' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money



IBPS RRB Special
Quantitative Aptitude

did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5(x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A ⇒ $\frac{1}{3}$ rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$ th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituting eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045
Ans: a

16. 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***


17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
∴ $? = 5^3 = 125$ ***Ans: c***

18. 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴ ? = 12 × 2.5 = 30
Ans: d

19. 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

విద్యా, ఉద్యోగ సమాచారం;
ప్రవేశాలు, ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు,
ఫెలోషిప్‌లకు సంబంధించిన లేటెస్ట్
అప్‌డేట్స్ కోసం క్లిక్ చేయండి..
www.sakshieducation.com

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?


ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



చిత్తూరు | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

మూడు నెలలే గడువు



తిరుపతి రుయా ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

- నిరుపేదల్లో నమ్మకాన్ని పెంచండి
- మౌలిక వసతులకు రూ.4 కోట్ల మంజూరు
- రోగులకు మెరుగైన సేవలందించాలి
- వైద్యులకు కలెక్టర్ ప్రద్యుమ్న సూచన
- రుయా, ప్రసూతి ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

తిరుపతి (అలిపిరి): 'రుయా, ప్రసూతి ఆస్పత్రులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు వైద్యులడిగినవన్నీ మంజూరు చేస్తున్నా.. మూడు నెలల్లో వైద్యులు, నర్సులు కలిసి కట్టుగా పనిచేయాలి. సమయపాలనతోపాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. నిరుపేదల్లో నమ్మకాన్ని పెంచాలి..' అంటూ కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న వైద్యులను ఆదేశించారు. ఆయన మంగళవారం తిరుపతి రుయా, ప్రసూతి ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రుయాలోని పురుషుల సర్జరీ వార్డు, ఆప్తమాలజీ, న్యూరో సర్జరీ, ఈ.ఎన్.టీ విభాగాలను, ప్రసూతి ఆస్పత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. రుయా, ప్రసూతి వైద్యులతో సమీక్ష నిర్వహించారు.

నిధులిచ్చాం..అభివృద్ధి చేయండి

కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రుయా, మెటర్నటీ ఆస్పత్రులకు అవసరమైన సౌకర్యాల కల్పనుకు సహకారాన్ని అందిస్తున్నామన్నారు. రుయా ఆస్పత్రిలో మౌళిక వసతుల కల్పనకు రూ.4 కోట్లను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. రుయాలో మరమ్మతుకు గురైన ఏసీలను రెండు రోజుల్లో బాగుచేయాలన్నారు. ఎన్‌టీఆర్ వైద్య సేవ ద్వారా నిరుపేదలకు మెరుగైన సేవలందించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు. ప్రసూతి ఆస్పత్రిలో తల్లీబిడ్డలు అవస్థలు పడకుండా అదనంగా మరో వంద పడకలు పెంచాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎస్వీ మెడికల్ కళాశాలలో నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణయ్య, సీఎస్ఆర్ఎంవో గీతాంజలి, డీఆర్ఎంవో మునిరత్నం, ఆర్ఎంవో డాక్టర్ శ్రీహరి, విభాగాధిపతులు పాల్గొన్నారు.

జిల్లాలో 258 డేంజర్ జోన్‌ల గుర్తింపు

జిల్లాలో 258 ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే డేంజర్ జోన్‌లుగా గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఏర్పేడు, స్పెయిట్ దేశస్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనలు బాధాకరమన్నారు. చిత్తూరు, నాయుడుపేట మధ్య 6 లైన్ల రోడ్డు, పలమనేరు, బెంగళూరు మధ్య 4 లైన్ల రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రమాదాల నివారణపై చైతన్యం తీసుకు వచ్చేందుకు పోలీసులు, ట్రాన్స్‌పోర్ట్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ అధికారుల ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

శ్రీవారి ట్రస్టులకు రూ.14.31 లక్షల విరాళం

తిరుపతి (అలిపిరి): తిరుమల శ్రీవారి ట్రస్టులకు మంగళవారం రూ.14.31 లక్షలు విరాళంగా అందింది. ఇందులో నిత్యాన్నప్రసాదం ట్రస్టుకు రూ.12.31 లక్షలు, గోసంరక్షణ ట్రస్టుకు రూ.2 లక్షలు విరాళంగా ఇచ్చారు. భక్తులు డీడీలు స్థానిక దాతల విభాగంలో అధికారులకు అందజేశారు.

జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్

గుర్రంకొండ: జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుర్రంకొండ మండలానికి చెందిన శ్రీలక్ష్మి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. యల్లంపల్లెకు చెందిన కృష్ణారెడ్డి కుమార్తె శ్రీలక్ష్మి. ఈనెల 16 నుంచి 21 వరకు కేరళలోని అలిపి పట్టణంలో జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంది. 43 కిలోల విభాగంలో 157.5 కిలోల బరువు ఎత్తి బంగారు పతకం కైవశం చేసుకుంది.

చిన్నారుల ప్రతిభకు పట్టం

SAKSHI arena one School fest
Brought to you by Dukes Waffy
Associate Sponsor DELHI PUBLIC SCHOOL

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'
రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు
సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ
SAKSHI INDIA SPELL Bee 2017
SAKSHI MATH BEE 2017

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాల కోసం...

Sakshi Office: Shop No-6, 3rd Floor, Sridevi Complex, Tilak Road, **TIRUPATI-** 99122 20586, **CHITTOOR-** 97054 44179కు కాల్ చేయవచ్చు.

సాఫ్ట్‌బాల్ సబ్‌జూనియర్స్ జట్టు ఎంపిక



జిల్లా సాఫ్ట్‌బాల్ జట్టుతో పీడీ, పీఈటీలు

పూతలపట్టు: పూతలపట్టు ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జిల్లా సాఫ్ట్‌బాల్ సబ్‌జూనియర్స్ జట్టును ఎంపిక చేసినట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షణ్ముగం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని త్వరలో ఒంగోలులో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

అండర్–14 బాలురు జట్టు

తరుణ్, దినేష్, కార్తిక్ (అరగొండ), గోపి, త్యాగరాజ్, శశికుమార్ (పూతలపట్టు ఉన్నత పాఠశాల), అజిత్(జి.డి నెల్లూరు), తాహీర్‌ఖాన్, అతీఫ్, ఫయాజ్ (పీలేరు), చందు, మునిరాజులు, దీనప్రకాష్ (దొడ్డిపల్లె పాఠశాల), సంతోష్ (పెనుమూరు), మనోజ్‌కుమార్ (ములకల చెరువు), ఆకాష్ (కె.గొల్లపల్లె), పవన్‌కుమార్ (జక్కొదన).

అండర్–14 బాలికల జట్టు

శ్రావణి, రుచిత, పుష్పలత, భవ్య, వీనిత (పూతలపట్టు), అరుణ, సంధ్య (పీలేరు), జోష, గిరీషా, ప్రీతి(పెనుమూరు), హారిక, అఖిల (అరణ్యకండ్రి), నందిని (రామకుప్పం), ప్రసన్న (ములకలచెరువు), జ్యోత్స్న(జక్కొదొన), సుశ్మిత, జీవన సంధ్య (యం.బండపల్లె) ఎంపికయ్యారు. కార్యక్రమంలో హెచ్ఎం చౌదరి, పీడీలు రవీంద్రారెడ్డి, కృష్ణ, సిరాజ్, దామోదరం, లీలాప్రభ, వసంతవాణి, పీఈటీలు హేమలత, సబిత, అక్తర్, ప్రదీప్, చౌదరి, ప్రవీణ పాల్గొన్నారు.



సాక్షి తిరుపతి సిటీ

www.sakshi.com

బుధవారం 23-8-2017

హోరెత్తిన ర్యాలీ

- జీఓ నం.64 రద్దుకు విద్యార్థుల పట్టు
- 14వ రోజుకు చేరిన ఆందోళన
- వ్యవసాయ కళాశాల నుంచి ప్రదర్శన
- అంబేడ్కర్ విగ్రహం వద్ద బైఠాయింపు

IIలో



ఎస్వీయూ మెయిన్ గేటు వద్ద ఉన్న డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాస్తారోకో చేస్తున్న ఎన్జీ రంగా వ్యవసాయకళాశాల విద్యార్థులు

తొలగని విఘ్నాలు

- వినాయక విగ్రహాల తయారీకి తీవ్ర ఆటంకం
- సకాలంలో తయారు చేయలేక ఇక్కట్లు
- అడ్వాన్స్ ఇచ్చిన వారి నుంచి పెరుగుతున్న ఒత్తిడి
- మిగిలింది రెండు రోజులే
- వర్షం ఆగకుంటే భారీ నష్టం తప్పదంటున్న తయారీదారులు



వర్షం నిలిచిన తర్వాత విగ్రహం పైనున్న కప్పను తొలగిస్తున్న తయారీ దారుడు

తిరుపతి మంగళం: వర్షం కొందరికి తీపి కబురునిస్తే మరికొంద రికి చేదు అనుభవాన్ని మిగుల్చుతోంది. కంటికి కునుకులేక, కడుపునకు తిండిలేక ఇన్నాళ్లూ కష్టపడినా ఫలితం లేకుండా పోతోందని వినాయక విగ్రహాల తయారీదారులు వాపోతు న్నారు. ఇటీవల అడపాదడపా వర్షం కురవడం తో అష్టకష్టాలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క పండగ దగ్గరప డడం, మరో పక్క వర్షం వదలకపోవడంతో విగ్రహాలను సకాలంలో అందివ్వలేమోనన్న ఆందోళన వెంటాడుతోందని పలువురు తయా రీదారులు వ్యక్తం చేస్తున్నారు.

రెండు వారాల ముందు నుంచే విక్రయాలు

తిరుపతిలోని బొమ్మల క్వార్టర్స్ వినాయక విగ్ర హాల తయారీకి పెట్టింది పేరు. ఇక్కడి నుంచే జిల్లా నలుమూలలకు విగ్రహాలు వెళ్తుంటాయి. వినాయక చవితికి మూడు నెలల ముందు నుంచే ఇక్కడ సందడి నెలకొంటుంది. చిన్న సైజు నుంచి భారీ విగ్రహాలు తయారు చేస్తుంటారు. పండుగకు రెండు వారాల ముందు నుంచే విగ్రహాలు కొను గోలు చేస్తుంటారు. వివిధ రూపాల్లో విగ్రహాల తయారీకి ఆర్డర్ ఇచ్చి వెళ్తుంటారు. అలాంటి వాటికి ముందుగానే రంగులు అద్ది విక్రయి స్తుంటారు. ఈ ప్రక్రియ చాలా జాగ్రత్తగా

▶ మిగతా IIలో

రేపటి నుంచి సెలవులో కమిషనర్



తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్.హరికిరణ్ వ్యక్తి విదేశీ పర్యటన నిమిత్తం 15 రోజుల పాటు సెలవుపై వెళ్లనున్నారు. ఈమేరకు మంగళవారం జీవోనెం.582 జీవోను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 24 నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఆయన యూకే, యూర ఫ్ దేశాల్లో పర్యటించనున్నారు. ఆయనకు సెలవు మంజూరు చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.కరికల్ వల్లవన్ ఉత్తర్వులు జారీచేశారు. అప్పటి వరకు కార్పొరేషన్ కమిషనర్గా (ఎఫ్ఏసీ) అడిషనల్ కమిషనర్ శ్రీదేవికి బాధ్యత ఇచ్చారు. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ సెక్రటరీ మాధవీలతకు తుడా వైస్‌చైర్మన్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ జీవోలో పేర్కొన్నారు. తుడా వీసీ, కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్ సెప్టెంబర్ 8వ తేదీ తిరిగివిధుల్లో చేరనున్నారు.

4 గంటల్లో శ్రీవారి దర్శనం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. సాయంత్రం 6 గంట వరకు 51,439 మంది భక్తు లు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 5 కంపార్ట్‌మెంట్లలోని సర్వద ర్శనం భక్తులకు 4 గంటలు, టైం స్లాట్‌లోని కాలి బాట భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభి స్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.2.67 కోట్లు లభించాయి. -**తిరుపతి (అలిపిరి)**



తిరుచానూరు
(శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం)



సోమవారం: ఉదయం 7 గంటలకు అష్టదళపాద పద్మారాధన సేవ. **టికెట్టు:** ఒకరికి రూ. 300. లడ్డు, వడ ఇస్తారు.

బుధవారం: ప్రతినెలా మొదటి బుధవారం ఉద యం 7గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.2 వేలు. వీరికి లడ్డు, వడతోపాటు ఉత్తరీయం, జాకెట్ పీస్ ఇస్తారు.

గురువారం: ఉదయం 7.30 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.600. వీరికి లడ్డు, వడ, దోశ, అప్పం, జిలేబి, మురుకు ప్రసాదంగా ఇస్తారు.

శుక్రవారం: ఉదయం 5.30 గంటలకు అమ్మవారి మూలమూర్తికి అభిషేకం జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.400. లడ్డు ఇస్తారు.

వస్త్రాలంకరణ సేవ
ప్రతి శుక్రవారమూ తెల్లవారుజాము ఉదయం 5.30 గంటలకు జరిగే అభిషేకంలోనే వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఇద్దరికి రూ.10వేలు. వీరికి లడ్డు, వడ, ఉత్తరీయం, జాకెట్‌ను బహుమతిగా ఇస్తారు.

లక్ష్మీపూజ
ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు లక్ష్మీపూజ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.116. జాకెట్ పీస్ ఇస్తారు.

సహస్రదీపాలంకరణ సేవ
ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఆస్థాన మండపంలో జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.516

శనివారం : ఉదయం 7 గంటలకు సామవేద పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.300. ప్రసాదంగా లడ్డు, వడ ఇస్తారు.

కల్యాణోత్సవం
ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.500. వీరికి ఉత్తరీయం, జాకెట్ పీస్, లడ్డు, వడ బహుమానంగా ఇస్తారు.

కుంకుమార్చన సేవ
ప్రతిరోజూ (రద్దీ సమయంలో మినహాయిస్తే) ఈసేవ జరుగుతుంది. **టికెట్టు:**ఇద్దరికి రూ.200. వీరికి రెండు లడ్డూలు ఇస్తారు.

ఊంజల్ సేవ
శుక్రవారం మినహా రోజూ సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ జరుగుతుంది. రూ.116 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

సుప్రభాత సేవ
ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు ఈ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

ఏకాంత సేవ
ప్రతి రోజూ రాత్రి 8.45 గంటలు, శుక్రవారం రాత్రి 9.15 గంటలకు ఏకాంత సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

సహస్రనామ, నిత్యార్చన సేవ
ప్రతి రోజూ ఉదయం 5.20 గంటలకు, శుక్రవారం 4 గంటలకు సహస్రనామ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25
ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు, శుక్రవారం 4.30 గంటలకు నిత్యార్చన సేవ జరుగుతుంది. రూ.25 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు







సినీనిర్మాత అశ్వినీదత్, కుటుంబ సభ్యులతో జిల్లా ఎక్సైజ్ కమిషనర్ ఎన్‌వీఎస్ ప్రసాద్, సినీనటి కళ్యాణి

తిరుపతి (అలిపిరి): తిరుమల శ్రీవారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో సినీ నిర్మాత అశ్వినీదత్, సినీనటి కళ్యాణి, జిల్లా ఎక్సైజ్ కమిషనర్ ఎన్.వి.ఎస్ ప్రసాద్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి లడ్డూప్రసాదాలు అందజేశారు.

హోరెత్తిన ర్యాలీ



ఎన్‌జీ రంగా వ్యవసాయ కళాశాల నుంచి ర్యాలీగా వస్తున్న విద్యార్థులు

యూనివర్సిటీక్యాంపస్: ర్యాలీ హోరెత్తింది. తమ చదువులకు భంగం కలిగే విధంగా ఉన్న జీఓ నం.64ను రద్దు చేయాలంటూ ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు చేస్తున్న ఆందోళన మంగళవారం 14వ రోజుకు చేరింది. ఉదయం వ్యవసాయ కళాశాల నుంచి టౌన్‌క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి నినాదాలు మిన్నంటించారు. ఎస్వీయూ ప్రధాన ద్వారం ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. అనంతరం అక్కడే బైఠాయించారు. జీఓ నం.64 రద్దు చేసేవరకు ఆందోళన విరమించబోమని ఆందోళనకారులు ప్రతినబూనారు. విద్యార్థులు మాట్లాడుతూ జీఓ నం.64 వల్ల తమకు ఉపాధి అవకాశాలు దెబ్బ తింటున్నాయన్నారు. నకిలీ కళాశాలలు, గుర్తింపు లేని కళాశాలల్లో చదివిన వారు తమకు రావాల్సిన ఉద్యోగాలు తన్నుకుపోతున్నారని ఆరోపించారు. ఎంతో కష్టపడి ఎంసెట్‌లో ర్యాంక్ సాధించిన తమకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని జీఓ నం.64ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థినాయకులు రషీద్, దినేష్, వాణి పాల్గొన్నారు.

తొలగని విఘ్నాలు

▶ Iవ పేజీ తరువాయి

చేస్తుంటారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా భారీ నష్టం తప్పదు.

చినుకు చింతాయె

తిరుపతిలో మూడు రోజులుగా అడపాదడపా వర్షాలు పడుతున్నాయి. బొమ్మల క్వార్టర్స్‌లో వినాయక విగ్రహాల తయారీకి తీవ్ర ఆటంకం ఎదురవుతోంది. ఆశించిన స్థాయిలో విగ్రహాలు తయారు చేయలేక పోతున్నారు. రంగులు అద్దకం, ఇతర పనులు అలాగే మిగిలిపోయాయి. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కార్మికులు నలిగిపోతున్నారు.

కళ తగ్గనున్న చవితి వేడుకలు

ధరలు ఆకాశాన్నంటడంతో ఈ సారి భారీ సైజు విగ్రహాలపై తిరుపతి ప్రజలు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఉన్నదాంట్లోనే సర్దుకుందాం అన్నట్టుగా చిన్నవి, ఓ మోస్తారు సైజులో ఉండే విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు.

నయా ఫ్యాషన్



ప్రదర్శనలో ఉంచిన వస్తువులు



తిలకిస్తున్న రెక్టార్ ఉమ

యూనివర్సిటీక్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంటోంది. సోమవారం ప్రారంభమైన ఈ ఎగ్జిబిషన్ బుధవారం కూడా కొనసాగనుంది. 114 మంది విద్యార్థులు మూడు గ్రూపులుగా విడిపోయి వివిధ రకాల వస్తువులు, ఆభరణాలు రూపొందించారు. వీటిని ప్రదర్శనలో ఉంచారు. వీసీ దుర్గాభవాని, రెక్టార్ ఉమ ఈ ప్రదర్శన తిలకించి విద్యార్థులను అభినందిచారు.

తిరుమల సేవల వివరాలు / గురువారం

సేవ	సంప్రదించాల్సిన సమయం	సేవా సమయం	టికెట్టు ధర	భక్తుల సంఖ్య
సుప్రభాతం	02.00	02.30	రూ.120	1
తోమాల సేవ	03.00	03.30	రూ.220	1
అర్చన	03.30	04.00	రూ.220	1
కల్యాణోత్సవం	10.00	12.00	రూ.1000	2
ఆర్జిత బ్రహ్మోత్సవం	12.30	14.00	రూ.200	1
డోలోత్సవం(ఊంజల్‌సేవ)	11.00	13.30	రూ.200	1
వసంతోత్సవం	13.30	15.00	రూ.300	1
సహస్ర దీపాలంకరణసేవ	17.00	17.30	రూ.200	1
ఏకాంత సేవ	(భక్తులకు అనుమతి లేదు)			

గురువారం ప్రత్యేక సేవ: తిరుప్పావడసేవ
హాజరు సమయం:ఉ:05.30, సేవ సమయం: ఉ:06.00, టికెట్టు ధర(ఒకరికి):రూ.850



అత్యాధునిక భద్రతా వ్యవస్థ



భద్రతా వ్యవస్థపై చర్చిస్తున్న సీవీఎస్‌ఓ ఆకె రవికృష్ణ

తిరుపతి (అలిపిరి): తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకోసం త్వరలో అత్యాధునిక భద్రతా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సీవీఎస్ఓ రవికృష్ణ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సిఫి సాఫ్ట్‌వేర్ సంస్థ నిపుణుల బృందంతో కలిసి మంగళవారం తిరుమలలోని సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన పరిశీలించారు. తిరుమలలో నిఘా, భద్రతను పెంచడంలో భాగంగా నిపుణుల సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఆధునిక భద్రతా పరికరాల ఏర్పాటుపై వారితో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమలలో పకడ్బందీగా నిఘా, భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రస్తుతం 600 సీసీ కెమెరాలున్నాయని, మరో 1400ను దశలవారీగా ఏర్పాటుచేస్తామన్నారు. వీడియోవాల్, స్కానర్లు.. తదితరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు సీవీఎస్‌వో శివకుమార్‌రెడ్డి, ఎస్ఈ–2 రామచంద్రారెడ్డి వీజీఓలు రవీంద్రారెడ్డి, సదాలక్ష్మి పాల్గొన్నారు.

1 నుంచి గోవిందరాజస్వామి
పవిత్రోత్సవాలు

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో సెప్టంబర్ 1 నుంచి 3 తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈనెల 31న చేపట్టే అంకురార్పణతో పవిత్రోత్సవాలు ప్రారంభంకానున్నాయి. మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం నిర్వహిస్తారు. సెప్టంబర్ 1న పవిత్ర ప్రతిష్ట, 2వ తేదీన మూలవర్లకు, ఉత్సవర్లకు, విమాన ప్రకారానికి, ధ్వజస్తంభానికి మీడ వీధుల్లోని శ్రీమఠం ఆంజనేయస్వామి వారికి పవిత్రాలు సమర్పణ ఉంటుంది. 3న చేపట్టే పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. గృహస్తులు ఇద్దరు రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు.

అలరించిన గాత్రకచేరి

తిరుపతి (అలిపిరి): తిరుమల నాదనీరాజనం వేదికపై మంగళవారం గాత్ర కచేరి భక్తులను అలరించింది. చెన్నైకి చెందిన రాంప్రసాద్ బృందం ఈ గాత్ర కచేరి నిర్వహించింది. వాగ్గేయకారులు రచించిన భక్తిసంకీర్తనల్ని సుమధురంగా ఆలపించారు. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.

38 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం



కలెక్టర్‌కు మొక్కలు చూపించి వాటి పేర్లను వివరిస్తున్న అటవీశాఖ డిఎఫ్ఓ

తిరుపతి మంగళం: పర్యావరణాన్ని పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా 38లక్షల మొక్కలను నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ పిఎస్.ప్రద్యుమ్న పేర్కొన్నారు. తిరుపతిలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వనం–మనం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడంపై అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విప్ప, బాదం, ఎర్రతురాయి, నాగలింగం, పచ్చతురాయి, ఎర్రచందనం, టేకు, జిట్రేగి వంటి మొక్కలను ఆయన పరిశీలించారు. మొక్కల పెరుగుదల, వాటి సంరక్షణపై అటవీశాఖ డీఎఫ్‌వో శ్రీనివాసులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ ఇటీవల వర్షాలు బాగా కురుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలు, అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలను విరివిగా నాటాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో 10లక్షల మొక్కలను నాటామని, 38లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్–2 చంద్రమౌళి, డీఎఫ్ఓలు శ్రీనివాసులు, దేవినేని ఫణికుమార్‌నాయుడు, ఇరిగేషన్ ఎస్ఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో పరిశుభ్రతను పాటిద్దాం

తిరుపతి అర్బన్: స్వచ్ఛ్‌రైల్ వారోత్సవాలు, పక్షోత్సవాల్లోనే కాకుండా నిరంతరం రైలు బండ్లలో పరిశుభ్రతను పాటించాలని తిరుపతి రైల్వే మేనేజర్ ఎం.సుబోధ్‌మిత్ర కోరారు. ఈనెల 16 నుంచి నిర్వహిస్తున్న స్వచ్ఛ రైల్వే పక్షోత్సవాల్లో భాగంగా 7వ రోజు మంగళవారం తిరుపతి పరిధిలోని పలు రైళ్లలో మరుగుదొడ్లు, బోగీల్లోని చెత్తను శుభ్రం చేశారు. మేనేజర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కువ శాతం మందికి రవాణా సేవలు అందించే రైల్వేను పదికాలాల పాటు రక్షించుకునేందుకు అందరూ సంఘటితంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు అవగాహన కలిగేలా బ్యానర్లు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వేణుగోపాల్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ హేమరాజ్ మీన, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సీటీఐ టీవీరావు, వేణు మాధవ్, చైతన్య శర్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై శిక్షణ

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి కరకంబాడిరోడ్డులోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటి) అనే అంశంపై ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఐఐటీ వారణిసి, టెక్‌నెక్స్ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిక్షణకు రిసోర్స్ పర్సన్స్‌గా ఎ.అశోక్‌కుమార్, లిక్సన్‌మన్నా హాజరై ఈసీఈ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వేగంగా ఎదుగుతున్న ఐవోటి రంగంలో అవకాశాలను అందుకోవడానికి సంబంధిత అంశంలో సమగ్ర, శాస్త్రీయ నైపుణ్యంతోపాటు తత్సంబంధిత అప్లికేషన్స్‌ను నేర్చుకోవాలని తెలిపారు. కన్వీనర్ డాక్టర్ సి.చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని రకాల నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే పలు ఉపాధి అవకాశాలను అందుకోగలమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు ఎంచుకున్న రంగంలో రాణించేందుకు నైపుణ్యం సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి, డాక్టర్ డి.శ్రీనివాసులురెడ్డి, ఈసీఈ విభాగాధిపతి ఎ.కృష్ణమోహన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

తిరుపతి అర్బన్: విజయవాడలో ఈ నెల 28న జరగనున్న బీసీ చైతన్య సదస్సుపై బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జల్లి మధుసూదన్ ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాలను మంగళవారం తిరుపతిలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బీసీలు సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవసరమైన కార్యోన్ముఖులుగా చేయడం కోసం నిర్వహిస్తున్న సదస్సుకు బీజేపీ జాతీయ నాయకులు హాజరుకానున్నారని చెప్పారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోదండపాణి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర అధ్యక్షుడు సుబ్బుయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం యాదవ్, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం



ముండ్లపూడిలో మట్టి వినాయకుడి ప్రతిమలు చేస్తున్న కార్మికులు

తిరుచానూరు: ప్రకృతి హితం కోసం మట్టి వినాయకుడినే పూజిద్దామని వైఎస్సార్‌సీపి తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు, తిరుచానూరు ఎంపీటీసీ బుజ్జిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గం మొత్తం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనున్నారని, ఇందులో భాగంగానే తిరుపతి రూరల్‌లో 5వేల మట్టి వినాయక ప్రతిమలను సిద్ధం చేశామని తెలిపారు. వీటిని గురువారం ప్రతి ఇంటికి పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ముండ్లపూడి సర్పంచ్ వెంకటరమణ, ఉపసర్పంచ్ సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ తిరుమలయ్య, పద్మావతి వేణుగోపాల్, వార్డు సభ్యులు మోహన్‌రెడ్డి, హరి, వైఎస్సార్‌సీపీ తిరుపతి రూరల్ యూత్ అధ్యక్షుడు సునిల్, సేవాదల్ అధ్యక్షుడు మోహన్ ఉన్నారు.



తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి తండ్రి సుబ్రమణ్యంరెడ్డి, దామినేటి కేశవులు, పంపిణీకి సిద్ధంగా ఉన్న మట్టి వినాయక విగ్రహాలు

మట్టి గణపయ్యకు జై

- 70 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి
- వందలాది మంది కార్మికులతో బొమ్మల తయారీ
- పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే తండ్రి సుబ్రమణ్యంరెడ్డి

తిరుపతి రూరల్ : పండుగలకు, వేడుకలకు పేదరికం అడ్డుకాకూడదని, పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో పండుగ వెలుగులు నింపాలన్న ధ్యేయంతో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సొంత నిధులతో 70 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. గత కొన్నేళ్లుగా ప్రతి ఏటా ఆయన ఈ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఎలాంటి రసాయనాలను వినియోగించకుండా కేవలం మట్టితోనే ఈ విగ్రహాలను తయారు చేయిస్తున్నారు. ఇందుకోసం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఏడు తయారు కేంద్రాలను ప్రారంభించారు. జిల్లాతో పాటు తమిళనాడు రాష్ట్రం నుంచి విగ్రహాల తయారీలో నిపుణులను దాదాపు 180 మందిని పిలిపించారు. ఆయా కేంద్రాల్లో గత 25 రోజులుగా తయారీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే దాదాపు 50 వేలకు పైగా విగ్రహాలు సిద్ధమయ్యాయి. ఈ నెల 24వ తేది నాటికి మిగిలిన 20 వేల విగ్రహాలు అందుబాటులోకి వస్తాయి.

పంచాయతీల వద్దే పంపిణీ

పార్టీలకు అతీతంగా జరుగుతున్న ఈ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కాకినాడలో ఉన్నారు. ఇప్పటికే తిరుపతి రూరల్, చంద్రగిరి, పాకాల మండలాల్లోని పలు పంచాయతీలకు వీటిని పంపించారు. 25వ తేది తెల్లవారుజాము నుంచి వాటిని ఉచితంగా పంపిణీ చేయనున్నారు.

ఎమ్మెల్యేతండ్రి పర్యవేక్షణలో..

నియోజకవర్గంలో జరుగుతున్న విగ్రహాల తయారీ పనులను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తండ్రి సుబ్రమణ్యంరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దామినేటి కేశవులు, చిన్ని మంగళవారం పర్యవేక్షించారు. విగ్రహాలు అద్భుతంగా ఉన్నాయని కితాబు ఇచ్చారు. మిగిలిన పనులను వేగవంతం చేయాలని సూచించారు.

జాతీయ లేజర్ రన్‌టీమ్ ఎంపిక

తిరుపతి స్పోర్ట్స్ : ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి లేజర్ రన్ పోటీలకు రాష్ట్ర జట్టును ఎంపిక చేసినట్టు ఏపీ మోడర్న్ టెంటాలిన్ అసోసియేషన్ కార్యదర్శి కె.కృష్ణ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీలో ఈనెల 27న జాతీయ స్థాయి లేజర్ రన్ పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన ఏపీ రాష్ట్ర స్థాయి జట్టు ఎంపికను సోమవారం తిరుపతిలో నిర్వహించినట్టు తెలిపారు.



జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

పలువురికి జరిమానాలు

తిరుపతి లీగల్ : మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడుపుతున్న ఇద్దరికి రూ.8,300 జరిమానా విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జూనియర్ జడ్జి సాయికుమారి మంగళవారం తీర్పు చెప్పారు. ట్రాఫిక్, ఈస్టు, అలిపిరి పోలీసు స్టేషన్ల పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న పదిమందికి రూ.17,450, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న 19 మందికి రూ.4,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. రేణిగుంట పోలీసు స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, వారికి వాహనాలు ఇచ్చిన యజమానులకు కలిపి 9 మందికి రూ.10,250, ఎంఆర్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో లైసెన్స్‌లేకుండా వాహనాలు నడపడం, వారికి వాహనాలు ఇచ్చిన యజ మానులకు కలిపి నలుగురికి రూ.13వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఇద్దరికి జరిమానా : తిరుమలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న కె.దుబ్బానాయక్‌కు రూ.750, అతనికి వాహనం ఇచ్చిన యజమాని ఎల్.సాలెమ్మకు రూ.1000 జరిమానా విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్‌జడ్జి సన్యాసినాయుడు మంగళవారం తీర్పు చెప్పారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు ఇద్దరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

స్వచ్ఛ మిషన్‌కు ఎంపిక

తిరుపతి తుడా : స్వచ్ఛ భారత్ మిషన్‌కి తిరుపతి నెహ్రూనగర్‌లోని ఉర్దూ పాఠశాల ఎంపికైంది. దేశవ్యాప్తంగా మెరుగైన పారిశుద్ధ్యాన్ని, పరిసర ప్రాంతాలను సుందరంగా ఉంచిన పాఠశాలలను ఎంపిక చేశారు. 79 పాయింట్లతో నెహ్రూనగర్‌లోని ఉర్దూ పాఠశాల ఎంపికైంది. దీనిపై పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలిని స్థానికులు ఘనంగా సన్మానించారు. స్థానికులు మహబూబ్ బాషా, చోటాసాహెబ్, బాబాసాహెబ్, ఎస్వీయూ రిటైర్డ్ సూపరింటెండెంట్ షాజహాన్, ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

ఎస్వీయూ సిబ్బందికి వీసీ అభినందన

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ లభించడంపై వీసీ దామోదరం సిబ్బందిని అభినందించారు. ఎస్వీయూ సెనెట్ హాల్‌లో మంగళవారం ఇంజనీరింగ్ కళాశాలలోని అధ్యాపకులు, సిబ్బందితో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని 5 యూజీ, నాలుగు పీజీ కోర్సులకు ఎన్‌బీఏ రావడం అభినందనీయమన్నారు. బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ప్రగతి సాధించడం వల్లే ఎన్‌బీఏ సాధ్యమైందన్నారు. 2015–16 విద్యాసంవత్సరం నుంచి ప్రవేశ పెట్టిన డ్యూయల్ డిగ్రీ కోర్సుకు మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కోర్సు నిర్వహణకు అవసరమైన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీటీఐతో కలిసి బీటెక్, కార్నిమిలాన్ వర్సిటీతో కలిపి ఎంఎస్‌ఐటీ నిర్వహిస్తున్నామన్నారు. ఇస్రోతో కలిపి ఎంటెక్ నిర్వహించడానికి ఇటీవలే ఎంఓయూ కూడా కుదుర్చుకున్నామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ దేవరాజులు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున పాల్గొన్నారు.

మా కుటుంబానికి రక్షణ కల్పించండి



విలేకరులతో మాట్లాడుతున్న గీత, మహిళా సంఘం నాయకురాళ్లు

తిరుపతి సిటీ: ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే తమ కుటుంబానికి కూరగాయల మార్కెట్టుకు చెందిన జానకిరామిరెడ్డి, వంశీ, ఆర్.ఆర్.భవి, దొరైరాజ్, సతీష్, ఆనంద్ నుంచి మా కుటుంబానికి రక్షణ కల్పించాలని గీత అనే మహిళ కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మహిళా సంఘం నాయకురాళ్లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తన మరిది నరసింహారెడ్డి మార్కెట్‌లో గత 6 సంవత్సరాలుగా కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నారని, ఆర్థిక లావాదేవీల కారణంగా మా కుటుంబాన్ని తీవ్రంగా వేధించడంతోపాటు మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన వారిపై ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు చేశామన్నారు. తన మరిదితోపాటు మా కుటుంబ సభ్యులెవరూ మార్కెట్టులో వ్యాపారం చేయరాదంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో పెట్టిన కేసును ఉపసంహరించుకుని రాజీకి రావాలని కోరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున తాను మార్కెట్టులోని షాపును తెరిచేందుకు వెళుతుండగా తనను మారణాయుధాలతో వెంబడించారని ఆరోపించారు. కావున వారి నుంచి తనకు, కుటుంబ సభ్యులకు ప్రాణ హాని వుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రమణమ్మ, సుబ్బలక్ష్మి, నిర్మలమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

25న వినాయకచవితి పూజ

తిరుపతి అర్బన్: తిరుమల నుంచి తిరుపతికి వచ్చే మొదటి ఘాట్ రోడ్డులోని వినాయక స్వామి విగ్రహం వద్ద ఈనెల 25న టీటీడీ రవాణా విభాగం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించనున్నట్లు టీటీడీ రవాణా విభాగం జనరల్ మేనేజర్ శేషారెడ్డి తెలిపారు. ఆరోజు ఉదయం 9:30 గంటలకు స్వామివారికి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. కళాకారుల సంగీత కార్యక్రమం ఉంటుందన్నారు. తిరుమలకు వెళ్లే రెండో ఘాట్‌రోడ్డులోని వినాయక స్వామి సన్నిధిలోనూ చవితి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

తిరుమల ఏఎన్‌సీ కాటేజీలో చోరీ


గదిలో చెల్లాచెదురుగా వస్తువులు(ఇన్‌సెట్) పట్టుబడ్డ దుండగుడు సూర్యనాయుడు

తిరుపతి (అలిపిరి): తిరుమలలోని ఏఎన్‌సీ కాటేజీలో చోరీజరిగింది. కరీంనగర్, శ్రీకాకుళంకు చెందిన భక్తులు సోమవారం ఏఎన్‌సీ కాటేజీ 369 ఏ, బీ గదుల్లో బస చేశారు. అదే రోజు రాత్రి శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మంగళవారం ఉదయం శ్రీవారి దర్శనానంతరం కాటేజీలో వారికి కేటాయించిన గదులకు చేరుకున్నారు. ఇంతలో గదుల తలుపులు తెరిచి ఉండడాన్ని చూసి పోలీసులుకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా గదుల్లో రూ.15 వేల నగదు, 3 సెల్ ఫోన్లు, 8 గ్రామలు బంగారు చోరీకి గురైనట్లు నిర్ధారించారు. మంగళవారం అర్ధరాత్రి పోలీసులు గుంటూరుకు చెందిన సూర్యనాయుడును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు క్యాంపస్ పాఠశాల విద్యార్థిని


విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్‌ఎం

యూనివర్సిటీక్యాంపస్: శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ స్కూల్ (క్యాంపస్ స్కూల్)లో 9 వతరగతి చదువుతున్న విద్యార్థిని కె.త్రివేణి జాతీయ స్థాయి పెంథలాన్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర రాజు తెలిపారు. ఈ నెల 27 నుంచి 29 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించడంతో ఆమె జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు.

మానవ ప్రయత్నానికి దైవశక్తి తోడవ్వాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శ్రీశివానంద లహరి స్వామీజీ

తిరుచానూరు : మానవ ప్రయత్నానికి దైవశక్తి తోడైనప్పుడే సత్ఫలితాలు సాధించగలమని తమిళనాడు రాష్ట్రం, తిరువణ్ణామలైలోని అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం పీఠాధిపతి శ్రీశివానంద లహరి స్వామీజీ తెలిపారు. ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పాంచాహ్నిక దీక్షగా శత చండీయాగాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం విలేకర్ల సమావేశంలో స్వామీజి వెల్లడించారు. ఎటువంటి వనరులు, రాజధానికి అనువైన నగరాలు లేకుండానే నూతన రాష్ట్రం ఏర్పాటయ్యిందని, మానవ ప్రయత్నానికి దైవ శక్తి తోడైతేనే సంకల్పం నెరవేరుతుందన్నారు. ఈ నెల 23నుంచి 27వ తేదీ వరకు యాగపూజలు, 28న మహాపూర్ణాహుతితో యాగం పూర్తవుతుందన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ, టీడీపీ ఆరోగ్య విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.సుధారాణి, నగర అధ్యక్షులు దంపూరి భాస్కర్‌యాదవ్, నిర్వాహకులు వి.మధన్‌మోహన్‌నాయుడు, పి.సందీప్, శిల్పారామం ఏవో కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

సమ్మె సక్సెస్

తిరుపతిలో 300 మంది బ్యాంక్ ఉద్యోగుల ధర్నా


ఎస్‌బీహెచ్ మెయిన్ బ్రాంచ్ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

తిరుపతి (అలిపిరి) : ప్రభుత్వరంగ బ్యాంకుల పరిరక్షణే ధ్యేయంగా మంగళవారం దేశవ్యాప్తంగా ఉద్యోగులు చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ప్రైవేట్ బ్యాంకులు మినహా ప్రభుత్వ సెక్టార్ బ్యాంకులన్నీ మూతపడ్డారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ బ్యాంకు శాఖల లావాదేవీలు నిలిచిపోయాయి. సమ్మెలో భాగంగా తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఎస్‌బీఐ శాఖ ముందు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో 300 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. యూనియన్ నాయకులు చంద్రశేఖర్, ధన్వంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేట్ పరం చేయాలనే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. బ్యాంకు రుణాల ఎగవేతదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఖాతాదారులపై అదనపు చార్జీల వసూలును రద్దు చేయాలని, జీఎస్‌టీ పేరుతో సర్వీసు చార్జీలు పెంచడం లాంటివి మానేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టే సంస్కరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. బ్యాంకుల్లో ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ పథకాన్ని మెరుగుపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగునంగా కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. బ్యాంకు ఉద్యోగుల ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం తిరుపతి మాడ్యుల్ వైస్ ప్రెసిడెంట్ జి.జయచంద్ర, యూనియన్ నాయకులు వెంకటపతి, మూర్తి, గిరిధర్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆంధ్రాబ్యాక్ యూనియన్ ఆధ్వర్యంలో..

తిరుపతి రామానుజ కూడలిలోని ఆంధ్రాబ్యాంక్ ముందు ఆల్ ఇండియా ఆంధ్రాబ్యాంక్ అవార్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఏఐటీయూసీ నాయకులు మురళి, బ్యాంకు యూనియన్ నాయకులు కృష్ణ, విజయభాస్కర్, మునస్వామి, వేణు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

చిట్టి చేతులు..'మట్టి' సంకల్పం


చిట్టి చేతులు ..గట్టి సంకల్పం.. వెరసి ముచ్చటైన మట్టి గణనాథుడు రూపు దిద్దుకున్నాడు. పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న పీఓపీ (ప్లాస్టర్ ఆఫ్ పేరిస్) విగ్రహాల వ్యతిరేక ఉద్యమంలో ఓ బుడతడు తానూ చేయికలిపాడు. తిరుపతిలోని సుందరయ్యనగర్‌కు చెందిన తొమ్మిదేళ్ల మునిలిఖితసాయి సెవెన్ హిల్స్ స్కూలులో నాలుగో తరగతి చదువుతున్నాడు. మట్టి గణపతి విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దాడు. స్వతహాగా సృజనాత్మక కళ ఉన్న ఈ కుర్రాడు తయారు చేసిన విగ్రహాలను చూసి స్థానికులు అబ్బురం చెందుతున్నారు.

– సాక్షి,తిరుమల

మట్టి విగ్రహాన్ని పూజిద్దాం


మట్టి విగ్రహాన్ని పూజిస్తున్న దృశ్యం

తిరుపతి తుడా: సంస్కృతి సంప్రదాయబద్ధంగా వినాయక చవితి వేడుకల్లో మట్టి విగ్రహాలనే పూజిద్దామని ఎమ్మెల్యే సుగుణమ్మ పిలుపునిచ్చారు. సేవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా మైదానంలో మట్టి విగ్రహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మట్టి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాలనే వాడాలని సూచించారు. కార్యక్రమంలో తుడా చైర్మన్ నరసింహయాదవ్, టీడీపీ ఆరోగ్య విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుధారాణి, దంపూరి భాస్కర్‌యాదవ్, గుణశేఖర్‌నాయుడుపాల్గొన్నారు.

ఆటల్లో చోటు కల్పించలేదని...

- పారిపోయిన బాలమందిరం విద్యార్థి
- మహారాష్ట్ర రైల్వే పోలీసుల అదుపులో విద్యార్థి
- పట్టుకొచ్చి తల్లికి అప్పగించిన వెస్ట్ పోలీసులు

తిరుపతి సిటీ: ఆ విద్యార్థి చదువుకునే హైస్కూల్‌లోని ఆటల పోటీల్లో పాల్గొనేందుకు చోటు కల్పించకపోవడంతో లీలాకుమార్ ఎవ్వరికీ చెప్పకుండా రైలెక్కి పారిపోయిన సంఘటన ఈనెల 19న చోటు చేసుకుంది. ఈ మేరకు వెస్ట్ సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేశారు. సీఐ కథనం మేరకు, చంద్రగిరి మండలం వెంకట్రాపురానికి చెందిన నాగరాజమ్మ కుమారుడు లీలాకుమార్ ఎస్వీ బాలమందిరంలో ఉంటూ శ్రీగోవిందరాజ స్వామి హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో స్కూల్ ఆటల పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించకపోవడంతో మనస్థాపం చెంది ఈనెల 19న హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలెక్కి పారిపోయాడు. రైల్వేపోలీసులు షోలాపూర్‌లో ఆ బాలుడిని ఆరా తీశారు. అలిగి వచ్చినట్లు రైల్వే పోలీసులు గుర్తించి వెస్ట్ సీఐకి సమాచారం అందించారు.

స్పందించిన వెస్ట్ సీఐ శ్రీనివాసులు

తప్పిన పోయిన లీలాకుమార్ షోలాపూర్ రైల్వే పోలీసుల అదుపులో ఉన్నట్లు వెస్ట్ సీఐ శ్రీనివాసులుకు సమాచారం అందింది. వెంటనే ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని వెస్ట్ హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి, కానిస్టేబుల్ మునికుమార్‌తోపాటు విద్యార్థి తల్లి నాగరాజమ్మను వెంటబెట్టి షోలాపూర్‌కు పంపించారు. రైల్వే పోలీసుల అదుపులో ఉన్న తన కుమారుడ్ని ఒక్కసారిగా చూడటంతో నాగరాజమ్మ అనందభాష్పాలు రాలుస్తూ హత్తుకుంది. అక్కడ్నుంచి ఆ బాలుడ్ని మంగళవారం వెస్ట్ సీఐ ముందు హాజరుపరిచారు.


లీలాకుమార్‌ను తల్లికి అప్పగిస్తున్న వెస్ట్ సీఐ

బాలుడ్ని తల్లికి అప్పగింత

విద్యార్థి లీలాకుమార్ తప్పిపోయినట్లు ఈనెల 19న ఎస్వీ బాలమందిరం వార్డెన్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు షోలాపూర్ నుంచి పట్టుకొచ్చిన బాలుడు లీలాకుమార్‌ను వార్డెన్ సమక్షంలో తల్లి నాగరాజమ్మకు సీఐ శ్రీనివాసులు, సిబ్బంది శంకర్‌రెడ్డి, మునికుమార్ అప్పగించారు. తన కుమారుడ్ని అప్పగించడంలో ప్రత్యేక చొరవ చూపిన సీఐకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే శారు.

చెర వీడని చక్కెర ఫ్యాక్టరీలు

- ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో చిత్తూరు, రేణిగుంట చక్కెర ఫ్యాక్టరీల మూత
- నాడు వేలాదిమంది కర్షకులు, కార్మికులను ఆదుకున్న ఫ్యాక్టరీలు
- ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- పునః ప్రారంభించాలని రైతుల డిమాండ్



జిల్లాకే తలమానికంగా నిలచి మూడు దశాబ్దాల పాటు వేలాది మంది కర్షకులు, కార్మికులకు జీవనాధారంగా నిలిచిన చిత్తూరు, రేణిగుంట సహకార షుగర్ ఫ్యాక్టరీలపై తెలుగుదేశం ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. తప్పుడు నిర్ణయాలు తీసుకుని అథఃపాతాళంలోకి నెట్టింది. లాభాల బాటలో ఉన్న ఫ్యాక్టరీలను నష్టాల సాకుతో మూడేళ్ల కిందట మూసివేశారు. ఫలితంగా ఫ్యాక్టరీనే నమ్ముకుని జీవనాధారం సాగిస్తున్న వేలాదిమంది కర్షకులు, కార్మికుల బతుకులు వీధిన పడ్డాయి.

–చిత్తూరు అగ్రికల్చర్

నాడు ఆదర్శం..

చిత్తూరు సహకార షుగర్ ఫ్యాక్టరీ రైతులకు వెన్నెముకగా నిలిచింది. జిల్లాలోని రైతులు ఏటా 2.50 లక్షల నుంచి 3 లక్షల టన్నుల మేరకు చెరకును తరలించే వారు. నవంబరు నుంచి ఆరు నెలలపాటు క్రషింగ్‌కు ఒప్పంద ప్రాతిపదికన 440 మంది కార్మికులు, మరో 150 మంది పర్మనెంట్, సీజనల్ ఉద్యోగులు పని చేసేవారు. దినదినాభివృద్ధి చెందిన ఈ ఫ్యాక్టరీకి దాదాపు 13 వేల మంది రైతులు సభ్యులుగా చేరారు. ఫ్యాక్టరీని సమర్థంగా నడుపుకునేందుకు గాను అప్పటి ప్రభుత్వాలు రైతులతో కూడి పాలక వర్గాన్ని ఏర్పాటు చేశాయి. దీంతో ఫ్యాక్టరీ దశాబ్దాల పాటు లాభాల బాటలో నడుస్తూ ఇతర జిల్లాల్లోని ఫ్యాక్టరీలకు ఆదర్శంగా నిలిచింది. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఫ్యాక్టరీకి ప్రభుత్వం చేయూత నివ్వడంతో ఫ్యాక్టరీని రైతులే సమర్థంగా నడుపుకున్నారు. ఈ ప్రక్రియతో ఫ్యాక్టరీ చెరకు రైతులు, కార్మికులకు జీవనాధారంగా నిలిచింది.

నేడు....

లాభాలబాటలో నడుస్తున్న చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీని స్వార్థ ప్రయోజనాల కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో నిర్వీర్యం చేశారు. గత హయాంలోనే ఫ్యాక్టరీని నష్టాల సాకుతో ప్రైవేటు వ్యక్తులకు అమ్మేందుకు చంద్రబాబు చర్యలు తీసుకున్నారు. ఫ్యాక్టరీకి చెందిన రైతులు కోర్టును ఆశ్రయించి ఆ ప్రయత్నాలను అడ్డుకున్నారు. తరువాత 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఫ్యాక్టరీకి నిధులను కేటాయించి, రైతులను ఆదుకున్నారు. అప్పటి నుంచి 9 ఏళ్లపాటు ఫ్యాక్టరీలో నిర్విరామంగా



చెరకు క్రషింగ్ చేపడుతూ వచ్చారు. రైతులకు, కార్మికులకు మొత్తాలు, వేతనాలు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిగేవి. తిరిగి 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ ఏడాది నుంచే చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్‌కు చరమగీతం పాడారు. ఫ్యాక్టరీలో నష్టాలను చూపుతూ 2015 జనవరిలో ఏకంగా మూయించి వేశారు. ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు 350 మందిని అర్ధాంతరంగా విధుల నుంచి తొలగించి వీధులపాలు చేశారు. ఫ్యాక్టరీకి చెందిన 150 మంది ఉద్యోగులకు 43 నెలల వేతనం రూ.3 కోట్ల మేరకు పెండింగ్‌లో ఉంది. ఫ్యాక్టరీకి చెందిన వాహనాలు (ట్రాక్టర్లు), ఇతర యంత్రాలు, సామగ్రి విక్రయానికి కూడా చర్యలు చేపట్టారు.

రైతు గోడు పట్టని ప్రభుత్వం

అర్ధాంతరంగా మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని కర్షకులు, కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. మూడేళ్లుగా ఫ్యాక్టరీ మూతపడడంతో తాము వీధులపాలయ్యామని రైతులు, కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీని పునః ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది జూలై 17వ తేదీన చెరకు రైతులు ఫ్యాక్టరీ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆగస్టు 3వ తేదీ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులు కుటుంబాలతో కలసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి, ఈ ఏడాదికి క్రషింగ్‌ను పునఃప్రారంభించాలని వారు డిమాండ్ చేస్తూ, ప్రభుత్వ వైఖరిని నిరసించారు. ఇకనైనా ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీని పునఃప్రారంభించి రైతులను, కార్మికులను ఆదుకోవడమే కాకుండా, పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





చెరకు రైతుల ఆకలి బతుకులు

గాజులమండ్యం శ్రీవేంకటేశ్వర సహకార చక్కెర కర్మాగారం దాదాపు మూడు దశాబ్దాల పాటు రైతులు,కార్మికులకు నీడనిచ్చి పోషించిన మహావృక్షం. మూడేళ్లుగా ప్రాభవాన్ని కోల్పోయింది. నష్టాల ఊబిలో కూరుకుపోయింది. సిబ్బంది జీతాలు, చెరకు తోలిన రైతులకు చెల్లింపులు ఆగిపోయాయి. కార్మికులు, చెరకు రైతుల జీవితాల్లో అంధకారం నెలకొంది. అండగా నిలవాల్సిన పాలకులు ప్రైవేటు కర్మాగారాలను ప్రోత్సహించే మోజులో రైతు సహకార కర్మాగారాన్ని నిట్ట నిలువునా ముంచేశారు. ప్రభుత్వం క్రషింగ్‌కు అనుమతులివ్వక పోవడంలో ఆంతర్యమేమిటో పరమేశ్వరునికే ఎరుక. – రేణిగుంట

రేణిగుంట మండలం గాజులమండ్యంలో శ్రీ వేంకటేశ్వర సహకార చక్కెర ఫ్యాక్టరీని 1978లో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రారంభించారు. శ్రీకాళహస్తి, చంద్రగిరి, పుత్తూరు, తిరుపతి నియోజకవర్గాల నుంచి రైతులు చెరకును సరఫరా చేసేవారు. చివరిసారిగా 2014–15 ఆర్థిక సంవత్సరంలో క్రషింగ్ జరిగింది. 2015–16వ సంవత్సరంలో రైతుల నుంచి 80వేల టన్నుల చెరకును సేకరించినప్పటికీ ప్రభుత్వ అనుమతులు లభించక పోవడంతో క్రషింగ్ నిలిపేశారు. అప్పటి నుంచి క్రషింగ్ పూర్తిగా ఆగిపోయింది. ఈ ఫ్యాక్టరీకి చెరకును సరఫరా చేసిన సుమారు 3,500మంది రైతులకు 2015 నుంచి రూ.13.5కోట్లు చెరకు బకాయిలు ఇప్పటి వరకు చెల్లించలేదు. దీంతో రైతులు ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేసి పోరాడుతున్నారు.

విడుదలైన రూ.13కోట్ల చెల్లింపులేవీ?

రైతుల బకాయిల చెల్లింపు అంటూ ప్రభుత్వం షూరిటీ ఇస్తామని చెప్పి ఆప్కాబ్ నుంచి రుణం రూపంలో ఐదు నెలల కిందట రూ.13కోట్లు విడుదల చేస్తున్నటు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించింది. ఇప్పటి వరకు ఆ మొత్తాలు బాధిత రైతులకు చెల్లించలేదు. పరిశ్రమలో పనిచేస్తున్న 270మంది ఉద్యోగులు, కార్మికులకు రూ.4.5కోట్ల వేతనాలు గత 21 నెలలుగా చెల్లించలేదు. అలాగే రిటైర్‌మెంటు ప్రయోజనాలు కూడా ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు కల్పించలేదు.

అనుమతులివ్వని ప్రభుత్వం

ఇప్పటికిప్పుడు ప్రభుత్వం క్రషింగ్‌కు అనుమతులిస్తే చక్కెర ఉత్పత్తి గంటల్లోనే బయటకు వచ్చే పరిస్థితి ఇక్కడ కనిపిస్తోంది. ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం లేదు. ఫ్యాక్టరీని మళ్లీ తెరిపించాలని గతంలో కార్మికులంతా ఆందోళనలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే రోజా కూడా ఈ



ఆందోళనలో పాల్గొన్నారు. సిబ్బంది, కార్మికులంతా రెక్కలు తెగిన పక్షుల్లాగా మిగిలారు. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి సీపీఎం నేతృత్వంలో ఫ్యాక్టరీ ఎదుట రిలే దీక్షలు చేసేందుకు ఇప్పటికే నోటీసు అందించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి



అంపశయ్యపై ఉన్న గాజులమండ్యం ఎస్వీ షుగర్స్ కర్మాగారానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. మూడేళ్లుగా క్రషింగ్‌కు ప్రభుత్వం ఎందుకు అనుమతులివ్వడంలేదో సమాధానం చెప్పాలి. రైతులకు బకాయిలతోపాటు పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలి. కార్మికులకు ఉద్యోగ భద్రతనివ్వాలి. రైతుల సంక్షేమంతో ముడిపడిన ఇలాంటి సహకార కర్మాగారాల పురోభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందించాలి.

– డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావు, ఎంపీ, తిరుపతి

Please Open Me

నాడు ..



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు మొదటగా దర్శనమిచ్చేది అగరంపల్లె వద్ద ఉన్న స్వాగత ద్వారం. ఈ ద్వారాన్ని 3దశాబ్దాల కిందట వైఎస్ గేటు గ్రామానికి చెందిన ఓదాత నిర్మించాడు. అప్పట్లో ఆలయానికి వచ్చే భక్తులకు మట్టి రోడ్డు, చుట్టూ పంట పొలాలు దర్శనమిచ్చేవి. ప్రస్తుతం సిమెంటు రోడ్లు, పెద్ద సంఖ్యలో భవనాలు ఏర్పడ్డాయి. -కాణిపాకం(ఐరాల)

నేడు





చెత్తను కొడితే ఎరువే..

- కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ
- తిరుపతి నగరపాలక సంస్థ ముందడుగు
- అమ్మకానికి సిద్ధంగా ఎరువు
- సత్ఫలితాలిస్తున్న నూతన ప్రాజెక్టు
- ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు



వ్యర్థానికి అర్థం దొరికింది. వృథా అవుతున్న వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చని కార్పొరేషన్ అధికారులు రుజువు చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చేపట్టిన బయో చస్ట్ మిషన్ సత్ఫలితాలను ఇచ్చింది. కూరగాయల వ్యర్థాలతో ఎరువులతయారీ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఇతర మున్సిపాలిటీలు కూడా దీనిపై దృష్టిసారించాయి.

తిరుపతి తుడా : ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో చెత్త సేకరణ ఇబ్బందులను తొలగించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ తీసుకుంటున్న చర్యలు సఫలమవుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలో రోజుకు 190 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో కూరగాయల వ్యర్థాల చెత్త 12 టన్నుల వరకు ఉంటోంది. రైతుబజారు, ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రామచంద్రకట్ట కూరగాయల మార్కెట్‌తో పాటు వివిధ హోటళ్ల నుంచి కూరగాయల వ్యర్థాలు 12 టన్నుల వరకు వస్తోంది. వీటి సేకరణ, తరలింపు అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ వ్యర్థాలను చెత్తతో కలిపి ఇప్పటి వరకు డంపింగ్‌యార్డుకు తరలించేవారు. ఢిల్లీ, భూపాల్ వంటి ప్రాంతాల్లో కూరగాయల వ్యర్థాల నుంచి నాణ్యమైన సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నారు. వీటిని ఆయా నగర పరిధిలోని చెట్ల పెంపకాలకు, మిగిలిన ఎరువులను రైతులకు విక్రయిస్తున్నారు. ఈ ఎరువుల వినియోగంతో మొక్కలు, పంటలు ఏపుగా పెరుగుతుండడంతో డిమాండ్ పెరిగింది. ఈవిషయాన్ని గ్రహించిన తిరుపతి నగర పాలక సంస్థ అధికారులు తిరుపతిలో బయో చస్ట్ మిషన్ ఏర్పాటు చేయాలని భావించారు. కమిషనర్‌గా హరికిరణ్ బాధ్యతలు చేపట్టిన తొలి నాళ్లలోనే ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని చర్యలు తీసుకున్నారు. గత నెల చివరి వారంలో బయో చస్ట్ యంత్రాలను ఏర్పాటు చేశారు.

సాంకేతికతను అందిపుచ్చుకున్న యంత్రాంగం

స్మార్ట్‌సిటీ అభివృద్ధికి అడుగులు పడుతున్న వేళ తిరుపతి నగరంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని వెనుక



ఆధునిక సాంకేతికత ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రయోగాత్మకంగా కూరగాయల వ్యర్థాలతో సేంద్రియ ఎరువుల తయారీకి శ్రీకారం చుట్టారు. తొలి ప్రాజెక్టుగా చేపట్టిన సేంద్రియ ఎరువుల తయారీ ప్లాంట్ నుంచి నాణ్యతతో కూడిన ఎరువు ఉత్పత్తి చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు విజయవంతం అయ్యింది. దీంతో రాష్ట్రంలోని మిగిలిన నగరపాలక సంస్థలు తిరుపతి వైపు చూస్తున్నాయి. చెత్త పరిష్కారానికి చెక్ పెట్టడంతో పాటు దాని నుంచి సేంద్రియ ఎరువు తయారీతో కార్పొరేషన్‌కు ఆదాయం వచ్చేలా ఈ ప్రాజెక్టు ఉండడంతో అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిద్ధంగా సేంద్రియ ఎరువు

ప్రయోగాత్మకంగా రూ.16లక్షల వ్యయంతో రాయల చెరువు రోడ్డులోని రైతు బజారు, తుడా రోడ్డులోని ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో బయో చస్ట్ మిషన్లను ఏర్పాటు చేశారు. ఇందిరా ప్రియదర్శిని మార్కెట్‌లో రోజుకు 8 టన్నులు, రైతు బజారులో 4 టన్నుల కూరగాయల వ్యర్థాలు వెలువడుతున్నాయి. రోజుకు 500 కిలోలు వ్యర్థాలను మిషన్‌లో డంప్ చేస్తున్నారు. వాటికి బాక్టీరియా ద్రవాన్ని తగిన మోతాదులో కలుపుతున్నారు. ఆటోమెటిక్ విధానంలో యంత్రం వ్యర్థాలను చిన్న ముక్కలుగా కత్తరించి మిశ్రమంగా మార్చుతుంది. ఇలా20 రోజులపాటు గాలి సోకకుండా కూరగాయల వ్యర్థాలను కుళ్ల బెడుతారు. 21వ రోజు యంత్రాల నుంచి ఎరువును బయటకు తీస్తారు. 10 టన్నుల వ్యర్థాల నుంచి 3 టన్నుల వరకు ఎరువు బయటకు వస్తుంది. దీనిని నాలుగు రోజులపాటు ఎండలో ఆరబెట్టి పొడి సేంద్రీయ ఎరువుగా అందుబాటులోకి వస్తుంది.

అమ్మకానికి సిద్ధంగా ఎరువు

బయో చస్ట్ మిషన్ సత్ఫలితాలను ఇచ్చింది. తొలిదశలో రోజుకు 500 కిలోలు వేసుకునే మిషన్లను ఏర్పాటు చేశాం. వీటి నుంచి నాణ్యమైన ఎరువు తయారవుతోంది. దీనికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. మరో రెండు పర్యాయాలు ఎరువులను తయారు చేసి ఆపై మిషన్ల కెపాసిటీలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా రోజుకు 500 కిలోల కూరగాయల వ్యర్థాలు వెలువడే ప్రైవేటు సంస్థల్లోనూ వీటిని ఏర్పాటు చేయించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేంద్రీయ ఎరువుల తయారీ ప్రయోగం విజయవంతమైంది. ఎరువు కిలోధర రూ.20లుగా విక్రయించేందుకు ఏర్పాట్లు చేశాం.

– సీహెచ్ హరికిరణ్, కమిషనర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్

K.R.Hospital
సాక్షి
మట్టి మేలు తలపెట్టవోయ్

రూ: 25,000 లక్కీడిప్ నగదు గెలుచుకోండి
మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మట్టి గణేశునికి జేజేలు పలుకుదాం.. మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి గణనాథుడ్ని ప్రతిష్టించి సాక్షి.. కే.ఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి. మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాలనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..
ఏకోదంత.. పర్యావరణ మిత్ర